# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 12-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### పోలీస్ స్టేషన్‌లో అమానుషం...

ఓ కేసు విచారణలో భాగంగా అదుపులోకి తీసుకున్న నిందితుడి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. కాళ్లకు సంకెళ్లు వేసి స్టేషన్ లో కూర్చోబెట్టారు. సంకెళ్లతోనే నిందితుడితో స్టేషన్ లో పనిచేయించుకున్నారు. కాళ్లకు సంకెళ్లతో చీపురు పట్టుకుని నిందితుడు ఊడుస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుందీ ఘటన.

### కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

## ఈ కేసులో న్యాయం జరిగింది

- పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో తగ్గుముఖం పడతాయని ఆకాంక్ష
- తాను ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించలేనని వెల్లడి
- ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై స్పందించిన అమృత



2

## హైదరాబాద్-మచిలీపట్నం రహదారి కోసం రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలుస్తాం

- అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి
- అన్ని క్లియరెన్స్ లు వచ్చాక నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతానని చెప్పారని వెల్లడి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2

## రేవంత్ రెడ్డిని కలిసిన మంచు మోహన్ బాబు, విష్ణు...

- రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించిన సినీ నటులు
- రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చించామని విష్ణు ట్వీట్
- చిత్ర పరిశ్రమకు ఆయన చొరవ చూపుతున్నారని కితాబు



2

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి...

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం

### అప్పుల విషయంలో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తూ హామీలు నెరవేర్చడం లేదని విమర్శ
- అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చిన కేసీఆర్
- కేసీఆర్‌ల ధ్యక్షతన బీఆర్ఎస్ శాసన సభా పక్ష సమావేశం
- హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారు
- ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చాం
- అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల గొంతుకగా ప్రభుత్వాన్ని నిలదీయాలి
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించారు. కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ పలు సూచనలు చేశారు..బీఆర్ఎస్ పార్టీ శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరు కావాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

హైదరాబాద్,మార్చి11,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించారు. కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ పలు సూచనలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరు కావాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలని అన్నారు. బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు, ఎండిన పంటలు, అందని కరెంట్, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరతపై శాసనసభలో, శాసనమండలిలో పోరాడాలని సూచించారు.

మిగతా 2వ పేజిలో..



2

## ప్రధాని మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం..

- మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ
- గంగాజలంతో పాటు పలు బహుమతులు అందజేసిన నరేంద్ర మోదీ
- మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ

## ఓటర్ జాబితాపై సందేహాలు.. రాజకీయ పార్టీలకు 'ఈసీ' పిలుపు

దిల్లీ: దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వివిధ సమస్యలను పరిష్కరించి ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి




తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది.

## 13వ నుంచి గద్దర్ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2014 నుంచి 2023 వరకూ ఒక్కో ఏడాదికి ఉత్తమ చలన చిత్రానికి అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. అవార్డులకు సంబంధించిన విధి విధానాలను తాజాగా ఖరారు చేసింది.



2

## డీలిమిటేషన్తో సీట్ల సంఖ్య పెరుగుతుంది

దిల్లీ: లోక్సభ నియోజకవర్గ పునర్విభజన అమలుపై దక్షిణాది రాష్ట్రం తమిళనాడు కొంతకాలంగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని..పార్లమెంట్లో సీట్ల సంఖ్య తగ్గుతుందని డీఎంకే ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ "డీలిమిటేషన్ ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నా. దీనిపై అభ్యంతరాలు ఉంటే తమిళనాడు సీఎం ఎమ్కే స్టాలినకు వాటిని లేవనెత్తే స్వేచ్ఛ ఉంటుంది. ఆ అంశాలపై సంబంధిత అధికారులు చర్చలు జరుపుతారు. నిర్ణయం న్యాయంగా ఉంటుంది. శాసనసభ, లోక్సభ అయినా ప్రతి రాష్ట్రంలోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య సహజంగానే పెరుగుతుంది" అని రాజ్నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. "తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుంది. కేవలం ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుతుందనేది సరైన వాదన కాదు" అని పేర్కొన్నారు. కాగా... లోక్సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే.



## ఆంధ్రాకు నీళ్లు... తెలంగాణా రైతులకు కన్నీళ్లా...

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కన పెట్టిందని విమర్శ
- కాంగ్రెస్ వచ్చింది... కరవు తెచ్చిందని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు నీరు ఇచ్చామన్న కేటీఆర్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మార్చి11,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కొత్త ఆయుధం దొరికింది. గోదావరి, కృష్ణా జలాల పైన రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి నీళ్లను ఆంధ్రకు వదిలి పెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులకు సాగునీరు లేదన్న కేటీఆర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని కానీ ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కరువు తెచ్చింది అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు ఇచ్చామని, రైతులకు 24 గంటల విద్యుత్తు అందుబాటులో ఉంచామని, సాగుకు నీళ్లు అందించామని, విత్తనాలు, ఎరువులు సమయానుకూలంగా అందించామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నదాతలపై కక్ష సాధింపు వంట కొనుగోళ్లలోను, గిట్టుబాటు ధర ఇచ్చేలాగా చూసామని, బీఆర్ఎస్ పాలనలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా రైతులకు ఎటువంటి భరోసా లేదని పేర్కొన్నారు. రైతు భరోసా రాక సాగునీరు ఇవ్వక, విత్తనాలు ఎరువులు ఇవ్వక, రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో ఆగమవుతుందని ఆయన విమర్శలు గుప్పించారు. విద్యుత్ కోతలతో అన్నదాతలు బోరున ఏడుస్తున్నారని తెలిపారు. సాగు చేసుకోవడానికి సరిపడా నీళ్లు ఇవ్వకుంటే చేతికి వచ్చిన పంట ఎండిపోతుందని మండిపడ్డారు. ఏం చేయాలో తెలియక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు.

# ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై స్పందించిన అమృత

**మొదటిపేజీ తరువాయి..**
ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై అమృత స్పందించారు. 2018లో తెలుగు రాష్ట్రాల్లో ప్రణయ్ హత్య కేసు సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఏ-2 నిందితుడికి మరణ శిక్ష, మిగతా నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై అమృత స్పందించారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. ఈ కేసులో న్యాయం జరిగిందని, పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో అయినా తగ్గుముఖం పడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తన నిరీక్షణ ముగిసిందని, న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని రాసుకొచ్చారు. తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మీడియా సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. తన బిడ్డ పెద్దవాడవుతున్నాడని, తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అలాగే అతని భవిష్యత్తును కాపాడుకోవడానికి నేను మీడియా ముందు కనిపించలేనని అన్నారు. తాను ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించలేనని పేర్కొన్నారు. దయచేసి మా శ్రేయోభిలాషులందరూ తమ గోప్యతను అర్థం చేసుకొని గౌరవించాలని అభ్యర్థిస్తున్నానని ఆమె రాసుకొచ్చారు.

# ఆర్ఆర్ఆర్‌పై నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**
రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గడ్కరీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి-భువనగిరి-చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. దాదాపు 95 శాతం భూసేకరణ కూడా పూర్తయిందని, రూ. 1000 కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారని తెలిపారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ ఆదేశించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతోందని, దీంతో గుడిమల్కాపూర్ నుంచి విజయవాడకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులకు గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు

# రేవంత్ రెడ్డిని కలిసిన మంచు మోహన్ బాబు, మంచు విష్ణు

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష్ణు కలిశారు. ముఖ్యమంత్రికి శాలువా కప్పి సన్మానించారు. ముఖ్యమంత్రితో భేటీకి సంబంధించిన ఫొటోలను మంచు విష్ణు తన 'ఎక్స్' ఖాతా వేదికగా పంచుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం తమకు లభించిందని మంచు విష్ణు పేర్కొన్నారు. పలు ముఖ్యమైన అంశాలపై ఆయనతో చర్చించడం ఆనందంగా ఉందని రాసుకొచ్చారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన చూపిన చొరవకు, నిబద్ధతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# ప్రధాని మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

**మొదటిపేజీ తరువాయి..**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది కి మారిషస్ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది. స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రాములం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ ప్రధాని నవీన్చంద్ర రాములాం, ఆయన సతీమణి వీణా రాముల్యాలకు 'ఓవర్సీస్ సిటిజన్ షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్కి వచ్చాను అప్పటికీ హెూలీకి పది రోజులే ఉంది ఈ సారి హెూలీ రంగులను నాతో పాటు భారత్కు తీసుకెళ్తా ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం" అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్న జర్నలిస్టు గంగదారి శ్రావణ్ కుమార్



ఆలేరు మార్చి 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా మంగళవారం నాడు జర్నలిస్టులకు సన్మానం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు గంగదారి శ్రావణ్ కుమార్ జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి...

**మొదటిపేజీ తరువాయి..**
బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని చెప్పారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై మాట్లాడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డీఏ, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ, మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. మహిళలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని చెప్పారు. "ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్‌ల విడుదలపై, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలపై పోరాడాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం, చేపల పంపిణీ సమగ్ర అమలుకు సంబంధించి అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని



కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల ప్రక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది. పార్టీలతో సీఈవో, డీఈవో, ఈఆర్వోలు సమావేశం కావాలని.. ఆ సమయంలో వారు అందించే సమస్యలు, కీలక సూచనలను స్వీకరించి దానిపై నివేదిక ఏర్పాటు చేసి కమిషన్కు సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కాగా, బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే వివిధ రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఈసీ స్పందించింది. ఆయా స్థాయిలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తాజాగా కోరింది.

# చాపల పెంపకం మా చెరువులో వ్యాపారం మాత్రం పక్క గ్రామాల్లో ఇదెక్కడి న్యాయం

**- మా ప్రజలకు చాపల అమ్మకుంటే చేపలు పట్టనివ్వం**
**- కాటేపల్లి గ్రామంలోని యువకులు ఆందోళన వ్యక్తం చేశారు**

మోటకొండూరు: మార్చి 11(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో చాపల పంచాయతీ కాటేపల్లి గ్రామ పరిధిలోని మంచి నీటి చెరువులో చాపల పెంపకం గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతుంది. అయితే కాటేపల్లి గ్రామంలో ముదిరాజులు లేకపోవడం వలన చెరువులలో చాపల పెంపకం పక్క గ్రామమైన చాడ గ్రామ ముదిరాజ్ సంఘం వారు చాపల పెంపకం చేస్తున్నారు. అయితే చాపలు పట్టే సమయంలో కాటేపల్లి గ్రామ వాసులకు ముందు ఇవ్వాలి అని గ్రామ ప్రజలు అడుగుతున్నారు. దీనికి చాడ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు కాటేపల్లి గ్రామ ప్రజల మాటలను పెడ చెవిన పెట్టి బయట వ్యాపారులకు చాపల అమ్మకం జరుపుతున్నారు, దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ...కాటేపల్లి గ్రామంలోని యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. మా ఊరి మంచి నీటి చెరువులో చాపలు పెంచి వేరే ఊరికి అమ్మదలిస్తే మా ఊరి గ్రామ ప్రజలకు ఇచ్చిన




తర్వాతనే వేరే వారికి అమ్మాలి అని చెప్పి వారు ఆందోళనకు దిగారు. అయితే దానికి వేరే గ్రామ ముదిరాజ్ సంఘం వ్యక్తులు వినకుండా మా ఇష్టం వచ్చిన వారికి అమ్ముకుంటాం మీరు అడగ వద్దు అని గొడవకు దిగడం జరిగింది. ఈ సందర్భంలో గ్రామంలోని ప్రజలు తీవ్రంగా చేపలు పట్టే వారిని వ్యతిరేకించడం జరిగింది. మా ఊరి చెరువులను చాపలు మా ఊరి వారికి ఇచ్చిన తర్వాతనే వేరే గ్రామానికి ఇవ్వాలని వారు ఆందోళన చేస్తున్నారు. దీనికి పరిష్కారం సంబంధిత అధికారులు చూపించవలసిందిగా గ్రామంలోని యువకులు




కోరుతున్నారు. తరువాత కాటేపల్లి గ్రామంలోని యువకులు మా ఊర్లోకి వేరే గ్రామ ముదిరాజ్ సంఘం వారు రావద్దు అని వస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. వారు మాత్రం మాకు యూనియన్ ఉన్నది మాకు సంఘం ఉన్నది మేము ఇలానే పెడతాము అని ముందుగా వాదిస్తున్నారు ఈ పరిణామం తీవ్రమై ఇరు గ్రామాల మధ్య గొడవ చెలరేగే విధంగా తయారు అయ్యే, సంఘటన కనిపిస్తున్నందున అధికారులు అప్రమత్తమై వీటిని త్వరగా పరిష్కరించాలని గ్రామంలోని కొందరు యువకులు అధికారులను కోరారు.

# చొల్లేడులో శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**- ఘనంగా రాధాకృష్ణుల కళ్యాణం**
**- ఘనంగా యజ్ఞం పూజ కార్యక్రమాలు**

మునుగోడు మార్చి 11 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వర 18వ కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. బాజా భజంతురులతో మేళ తాళాలతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా మాజీ ఉపసర్పంచి దేవాలయ కమిటీ చైర్మన్ గోదల శంకర్ రెడ్డి దంపతులు, కొండపల్లి రంగారావు పద్మ వారి కుమారులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణం నిర్వహించారు, రాధాకృష్ణులకు మాజీ సర్పంచి జనిగల మహేశ్వరి సైదులు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండపల్లి రంగారావు పద్మ, కుమారులు, ఆలయ పూజారి శ్రీధర్ శర్మ, మాజీ ఉపసర్పంచి ఆలయ కమిటీ చైర్మన్ గోదల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచి జెనిగల మహేశ్వరి సైదులు, మాజీ సర్పంచి ముప్ప రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జెనిగల సత్తయ్య, మాజీ ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, మాజీ ఎంపిటిసి బొడ్డురాజు మాజీ ఎంపిటిసి మాదాసు అంజయ్య, మాజీ ఎంపిటిసి బొడ్డు నరసింహ, జెనిగల కృష్ణయ్య, ఉడుగుండ్ల వెంకన్న, జనిగల ముత్యాలు, కట్కూరి శ్రీను, కట్కూరి అంజయ్య, చొల్లేటి నరసింహ చారి,



గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# నియోజకవర్గ వ్యాప్తంగా లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలి..

**- లో వోల్టేజ్ సమస్య ను సత్వరమే పరిష్కరించి పంటలు ఎండిపోకుండా చూడాలి**
**- ఫోన్లో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,మార్చ్11,(నిజం చెపుతాం):లో వోల్టేజ్ సమస్య వల్ల పంటలు ఎండిపోతున్నాయని గట్టుపల్ మండలానికి చెందిన కొందరు రైతులు హైదరాబాదులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసి విన్నవించారు.రైతుల సమస్యను విన్న రాజ్ గోపాల్ రెడ్డి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి లో వోల్టేజ్ సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు.ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని విద్యుత్ అధికారులను కోరారు.నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ఎక్కడెక్కడ లో వోల్టేజ్ సమస్యలు ఉన్నాయనే పూర్తి సమాచారం స్థానిక నాయకుల ద్వారా సేకరించి సత్వరమే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# ఆమనగంటి తిరుమలేష్ వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



సంస్థాన్ నారాయణపురం,మార్చి11,(నిజం చెపుతాం):బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి శివరాత్రి కవిత విద్యాసాగర్ కి బిజెపి యువనేత ఆమనగంటి తిరుమలేష్ వివాహ ఆహ్వాన పత్రిక హైదరాబాద్లోని వాళ్ల స్వగృహం నందు ఆహ్వాన పత్రికను అందజేసి వివాహానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజే తిరుమలేష్



మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ యువనేత ఆమన గంటి తిరుమలేష్ వివాహం సందర్భంగా ఆయన సొంత గృహం నందు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,బంధుమిత్రులు,తదితరులు,పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,మార్చి11,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా అయినా స్వగృహంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నాయకులు చల్లూరు మురళీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి,ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# రిసెర్చ్ స్కాలర్ ని సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మార్చి 11,( నిజం చెప్తాం ):నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు–చెన్నై నందు గల డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి.హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన పలితాల్లో ఎంపికకాబడినందున నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం రోజున నకిరేకల్ పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. పిజికల్ ఎడ్యుకేషన్ నందు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డా.ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష మరియు ప్రజంటేషన్ %ు% ఇంటర్వ్యూ నందు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం మరియు పిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగం నందు ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎస్.ఎస్.సి బ్యాచ్



ఆలేరు మార్చి 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఎమ్మె బాలకిషన్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందడం జరిగింది.అతనికి భార్య మరియు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 68 స్నేహితులు కలిసి తలా కొంచెం అమౌంట్ పోగుచేసి రూ.61,600 రూపాయలను మంగళవారం నాడు పోస్ట్ ఆఫీస్ నందు అతని పాప ఎమ్మె శ్రీవల్లి పేరు మీద సుకన్య సమృద్ధి యోజన క్రింద అకౌంట్ లో జామ చేసి వారి కుటుంబానికి పాస్ బుక్ ను అందజేయడం జరిగింది.అందించిన వారిలో పంతం కృష్ణ,ఆలేటి అజయ్ కుమార్,కళ్లెం జితేందర్,ఎండీ హకీమ్,బండ్రు సిద్దులు,గంజి వెంకటేష్,గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రాజపేట,మార్చి11 (నిజంచెపుతాం) మండలంలో ని రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను రఘునాథపురం తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ మంగళవారం ప్రారంభించారు. రఘునాథపురం గ్రామానికి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి అడిగిన వెంటనే పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్ నేత, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్,కటకం ప్రశాంత్, దొంకెన భాస్కర్, చల్లూరి చిన్నపోచయ్య,కటకం గణేష్,కలకుంట్ల సంపత్,బత్తిని బాలరాజు,రామచంద్రం, తమ్ముడి అశోక్, అశోక్, పెద్దిరాజు,బాలనర్సు, శ్రీను,గోలి కిరన్,ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ ఎల్లేష్. మాదిగ దంపతులు క్రికెట్ కిట్ అందజేత



డిండి (గుండ్లపల్లి) మార్చి 11 (నిజం చెపుతాం) డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఎల్లేష్, భాగ్యశ్రీ గార్లు వావిల్ కోల్ పోస్టాఫీసు లో పని చేస్తున్న, వెంకటేష్ స్టేట్ క్రికెట్ టీం లో సెలెక్ట్ అయిన సందర్భంగా క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ ఎల్లేష్ దంపతులు మాట్లాడుతూ క్రికెట్ క్రీడలో యువత పట్టుదలతో ఆడాలని అన్నారు. వావిల్ కోల్ పోస్ట్ ఆఫీస్ లో. పనిచేసిన వెంకటేష్ స్టేట్ క్రికెట్ టీం లో సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని అన్నారు. చిన్నతనంలో వెంకటేష్ చాలా చురుకుగా క్రికెట్ ఆడుతున్న సందర్భంగా టీమిండియాలో చోటు దక్కించుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా వారు అన్నారు. న

# తెగుళ్ల బెడద నుండి తట్టుకోలేక రైతుకు తప్పని తిప్పలు



మునుగోడు మార్చి 11 (నిజం న్యూస్): మునుగోడు మండల పరిధిలోని జక్కలవారిగూడెం గ్రామంలో ఎండిపోతున్న మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ %డి%. వేణుగోపాల్ వరి పంట క్షేత్ర సందర్శన చేశారు. రైతుతో మాట్లాడుతూ చౌడు భూమిలో వరి పంట వేసుకున్నప్పుడు జింకు లోపం వస్తుందని, ఇది వచ్చినప్పుడు పంట ఎదుగుదల తగ్గిపోయి ఇటుక రంగులోకి మారిపోయి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని తెలియజేశారు. దీని నివారణకు తప్పనిసరిగా 20 కేజీల జింకును విధిగా వేసుకోవాలని లేనిచో పైపాటుగా పిచికారి చేయాలని సూచించారు. యాసంగి సీజన్లో బోర్ల కింద వరి సాగు చేసుకునే రైతులు నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలైన పప్పు ధాన్యాలు, మొక్కజొన్న మరియు ఇతర కూరగాయలు సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు బిందు సేద్యం లో ఆయిల్ పాము తోటల పెంపకం కూడా చేసుకోవాలని సూచించారు. దీనికి ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని పూర్తి వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో (టెక్నికల్ ) %ూ%.మల్లేష్, ఏఈఓ మౌనిక, రైతు కర్నాటి ఈశ్వరయ్య పాల్గొన్నారు...

# సీసీ రోడ్డు వేశారు.. నీళ్లు పట్టడం మరిచారు...



యాదగిరిగుట్ట,మార్చి 11(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామం (బీసీ) కాలనీలో గత నాలుగు రోజుల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు వేశారు. కానీ, దానిని మళ్లీ తిరిగి చూసే నాథుడే కరువయ్యారు.ఇట్టి నిర్మాణం పనులను ఆర్ఎంసీ కాంట్రాక్టర్ కు అప్పజెప్పడంతో రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకుండా పోతుంది. ఇసుకకు బదులు ఎక్కువ మొత్తంలో కంకర పొడి వాడుతున్నారు.సీసీ రోడ్డు వేసిన తర్వాత 10 నుంచి 15 రోజుల వరకు సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి. అలా చేపడితే రోడ్డు నాణ్యంత గా ఉంటుంది. రోడ్డు వేసి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ.. రోడ్డు వేశామ అంటే వేశామ అన్నట్లు సీసీ రోడ్డు నిర్లక్ష్యంగా వదిలేశారు. వాటర్ క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాలు ఉండవలసిన సీసీ రోడ్డు కొద్ది రోజులకే నెర్రెలువారి పగుళ్లు ఏర్పడి ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే సదరు కాంట్రాక్టర్ క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు..

## -కలెక్టర్ ఆదేశాలతో మండల అధికారుల ప్రత్యేక సమావేశం



రాజపేట,మార్చి11 (నిజంచెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల ప్రత్యేక అధికారిణి శాంతి నిర్మల ఆధ్వర్యంలో రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవాలని గ్రామాలలో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి ఉంటేనే ఇసుక అనుమతి ఇవ్వాలని ఇంచార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డిని ఆదేశించారు.అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మార్చి 31 తేదీ లోపు రుసుము చెల్లించిన వారికి 25% సబ్సిడీ వర్తిస్తుందని,పంచాయతీ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు సమాచారం ఇవ్వాలని, వేసవి సందర్భంగా గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా పబ్లిక్ లేదా ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.సమావేశంలో ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో నాగవేణి,ఎంపీఓ ఆవుల కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం దురిశేటి సాయి నరసింహ జన్మదిన వేడుకలు

## - తనకు సహకరించిన తల్లిదండ్రులకు,గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.



వేములవాడ,మార్చి 11(నిజం చెపుతాం) వేములవాడ బి.సి (విశ్వబ్రాహ్మణ)కులానికి చెందిన దురిశేటి సాయి నరసింహ వేములవాడ పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి వెనకాల తన సొంత ఇంటి నివాసంలో ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో తన జన్మదిన వేడుకలు సందర్భంగా ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా మొక్కలు నాటి తన జన్మ దినోత్సవాన్ని అందరితో పంచుకున్నారు.తన జీవితం చిన్నప్పటినుండి ఎన్నో ఒడిదుడుకులు దాటుకొని ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. తన చిన్ననాటి జీవిత విషయాలను గుర్తు చేసుకొని వేములవాడలోని చెక్కపల్లి బస్టాండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని తదుపరి తన ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిచేసుకుని ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీ సికింద్రాబాద్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకుంటున్నానని అన్నారు. ఇప్పటివరకు సహకరించిన నా తల్లిదండ్రులకు నా గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అలాగే నా పై చదువులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని మన రాష్ట్ర,దేశ అభివృద్ధి కొరకై అన్ని విధాలుగా నా ఆలోచనలు నా చదువును నా దేశానికి అంకితం చేస్తాను అని అన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ:



తంగళ్లపల్లి, మార్చి11, (నిజం చెపుతాం తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నక్కరవి ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్ లో పదవ తరగతి చదువుచున్న 27 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, తాజా మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, తాజా మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న - లింగం, బిఆర్ఎస్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ మోహన్ రెడ్డి , బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, బండి భాస్కర్, నెబూరి నవీన్, టీచర్స్ వాసుదేవరావు, సజ్జనం శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ నాయకుల నిరసన దీక్ష



తంగళ్లపల్లి, మార్చి 11, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ చట్ట%కీ% వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్2, గ్రూప్3 పాటు అన్నీ రాకాల ఫలితాలను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సొసనపల్లి బాలయ్య ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ, ఈ ఫలితాల వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని కావున చట్ట%కీ% అమలు తరువాత ఫలితాలను విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# భారతీయ వంటకాలు ప్రత్యేకమైనవి...





చందుర్తి మార్చి 11(నిజం న్యూస్): చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్.జలంధర్ రెడ్డి అధ్యక్షతన "ఫుడ్ ఫెస్టివల్" నిర్వహించడం జరిగింది. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లో భాగంగా తెలంగాణ భాగస్వామ్య రాష్ట్రమైన హర్యానా రాష్ట్ర ప్రత్యేక వంటకాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూడపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లేశం మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా నివసిస్తున్న భారతదేశంలో ప్రతి రాష్ట్రం ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలను కలిగి ఉంటుంది. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్రం యొక్క వంటలను పరిచయం చేయడం వలన విద్యార్థుల్లో ఉత్తర- దక్షిణ భారతదేశ సంస్కృతులను తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా విద్యార్థుల్లో బాల్య దశ నుంచే జాతీయ సమైక్యత భావం అలబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రంలోని వివిధ వంటకాలతో పాటు తెలంగాణ ప్రాంత వంటలను కూడా తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జితేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏం. అనిత, కె. శ్రీధర్, బి రాజు, ఎస్.రమేష్, హరిక, ప్రణవి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



చందుర్తి మార్చి 11(నిజం న్యూస్): గత శనివారం మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మంగళవారం మృతి చెందారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన పోతరాజు గంగాధర్ (45) శనివారం ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాగ మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అకాల మరణం చందనంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఎగుమామిడి అఖిల్ రెడ్డికి అభినందనల వెల్లువ



చందుర్తి మార్చి 11(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం మర్రిగడ్డ గ్రామ ముద్దు బిడ్డ ఎగుమామిడి సత్యనారాయణ రెడ్డి(గిర్ని) కుమారుడు ఎగుమామిడి అఖిల్ రెడ్డి కి గ్రూప్ 2 లో తెలంగాణ రాష్ట్రం లో 34 వ ర్యాంక్ సాధించాడు. వారికి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు దూది శ్రీనివాస్ రెడ్డి గ్రామం తరపున ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీలో ప్రభుత్వ స్కూళ్లకు కొత్త యూనిఫామ్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం (జూన్ 12) నుంచి స్కూల్ యూనిఫామ్లు మారనున్నాయి. కొత్త యూనిఫామ్లకు మంత్రి లోకేశ్ ఆమోదం తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా ఈ యూనిఫాం రూపొందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లో భాగంగా స్టూడెంట్లకు యూనిఫామ్, బ్యాగు, బెల్ట్ ప్రభుత్వం అందించనుంది.



# ఉప్పుటేరు మూడవ వంతెనకు "సివికె రావు పేరు పెట్టాలి



**- కమ్యూనిస్ట్ గాంధీకి ఘన నివాళి...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 11:చిత్తజల్లు వెంకట కృష్ణారావు (సివికె రావు )113వజయంతి సందర్భంగా సినిమా రోడ్ సంత చెరువు పార్కువద్ద ఆయన విగ్రహానికి సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బిసి సామాజిక వర్గానికి చెందినసివికె రావు విదేశాల్లో ఐసిఎస్ (ఐఎఎస్ను మించిన) ఉన్నత విద్య పూర్తి చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని కాకినాడ పురపాలక కౌన్సిలర్గా, చైర్మన్గా, ఎమ్మెల్యేగా ప్రజాహిత ప్రయోజన ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర చరిత్రలో కమ్యూనిస్ట్ గాంధీగా నిస్వార్థ సేవలందించిన దేశభక్తుడని రమణరాజు పేర్కొన్నారు. చైర్మన్గా ఎమ్మెల్యేగా ఏకకాలంలో రెండు ఉన్నత పదవులు నిర్వహించిన ఏకైక ప్రజానేతగా ఖ్యాతి చెందారన్నారు. కాకినాడ జగన్నాధపురం ఉ ప్పుటేరు మీద నిర్మించే మూడవ వంతెనకు సివికె రావు వారధిగా నామకరణం చేయాలని రమణ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ట్విన్నింగ్ స్కూల్ ప్రాజెక్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు..

**- పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాల సందర్శన...**

చందుర్తి మార్చి 11(నిజం న్యూస్):ట్విన్నింగ్ స్కూల్ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు తయారు చేసిన వినూత్న పరికరాలను పరిశీలించారు. అలాగే పాఠశాలను సందర్శించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించి, డిజిటల్ తెరపై పాఠ్యాంశాలను వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం హన్మాజీపేట గ్రామంలోని సి. నారాయణరెడ్డి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, కొత్తూరి శ్రీధర్, రాచకొండ ప్రసాద్, రాకం రవి, బంటు వనిత, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.







# జనసేన 12వ ఆవిర్భావ సభను విజయ వంతం చేద్దాం

**- నియోజక వర్గ ఇన్చార్జి బండారు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి సుభాష్ పిలుపు**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): జనసేన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, ఈనెల 14న పిఠాపురంలో జరిగే 12వ పార్టీ ఆవిర్భావ సభను కనీవిని ఎరుగని రీతిలో విజయ వంతం చేద్దామని కొత్తపేట నియోజక వర్గ జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆలమూరు మండలం లోని పినపళ్లలో గ్రామ సర్పంచ్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సంగీత సుభాష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సంగిత లక్ష్మీకాంతం కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజక వర్గ స్థాయి ఆవిర్భావ సన్నాహక సభకు నియోజక వర్గ పరిశీలకులు, ఉ మ్మడి జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, నియోజక వర్గ ఇన్చార్జి బండారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నేతలు, అభిమానులు అందరూ ఆవిర్భావ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు తీసుకోవలసిన చర్యలు, సౌకర్యాల కల్పనపై ఇన్చార్జి బండారు, సర్పంచ్ సుభాష్ తదితరులు పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. పుష్కర కాలం సుదీర్ఘ పోరాటం అనంతరం తొలిసారిగా రాష్ట్రంలో అధికార భాగస్వామిగా కూటమి ప్రభుత్వంలో ఉంటూ నిర్వహిస్తున్న ఈఆవిర్భావ సభకు ప్రత్యేకత ఉందన్నారు. ప్రతీ జన సైనికుడు రెట్టించిన ఉ త్సాహంతో సహచర పార్టీ సానుభూతి పరులను సమన్వయం చేసుకుని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లను పార్టీ శ్రేణులందరూ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశాన్ని విజయ వంతం చేసిన సర్పంచ్ సుభాష్ కు పార్టీ నేతలు, అభిమానులందరూ అభినందనలు తెలియ జేశారు. చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు, ఎంపీటీసీ పెదిరెడ్డి పట్టాభి, సలాది జయ ప్రకాష్, సిరిగినీడి పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.






# భారీ స్థాయిలో జనసేన సభ...

**- రాష్ట్రం దివాళాకు జగన్ వైఖరే కారణం**
**- మంత్రులు నాదెండ్ల, దుర్గేష్...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 11:ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గం లోని చిత్రాడ గ్రామంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్నామని ఈ సభకు లక్షలాది మంది జనసైనికులు హాజరవుతారని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆయా కమిటీలు పకడ్బందీగా చేస్తున్నాయని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు చెప్పారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి ఆవిర్భావ సభ ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు నాదెండ్ల, కందులలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలో ఉండి ఈ సభను నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరవ్వడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభ ప్రాంగణంతో పాటు పలు చోట్ల వైద్య శిబిరాలు, తాగునీరు, భోజన సదుపాయం, ఎల్ఈడి స్క్రీన్స్, మరుగు వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉ న్న జనసేన అధినేత పవన్ అభిమానులు, జనసైనికులు ఈ సభకు లక్షల్లో హాజరవుతారని మనోహర్, దుర్గేష్లు చెప్పారు. ఈ సభ ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 12న వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టే యువత పోరుపై వారు స్పందించారు. యువతతో పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఇప్పుడు ఫీజు పోరు అంటూ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. రాష్ట్రం నాశనం అవ్వడానికి జగన్ వైఖరి కారణమని వారు చెప్పారు. వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వానికి యువత, మహిళలు, రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని కందుల, నాదెండ్లలు అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పి హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, పత్సమట్ల ధర్మరాజు స్థానిక నాయకులు తలాటం సత్య, చోడిశెట్టి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?

**- జగన్ తీరుపై ఎమ్మెల్యే నెహ్రూ అసహనం**
**- వైసీపీ దుష్టపాలనను యువత అంతం చేశారు....**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 11: వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హెూదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డిఏ కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీఏ ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు 4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనం అని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువజన మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎండీ జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉ ండవల్లి వీర్రాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

5_3.qxd 3/12/2025 2:35 AM Page 1



# వై ఎస్ ఆర్ సి పి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించండి

### మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తిసూర్యనారాయణ రెడ్డి



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి11 నిజం చెప్తా న్యూస్అనపర్తి: ఈనెల 12వ తేదీన వై ఎస్ ఆర్ సి పి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఆనాడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటలో వై ఎస్ ఆర్ సిపి ని ప్రకటించి 13 సంవత్సరాల పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి పార్టీ అడుగుపెడుతుందని ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని అనపర్తి నియోజకవర్గ ప్రధాన కేంద్రం అనపర్తి లో ఉదయం 8:30 గంటలకు కెనాల్ రోడ్ లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలనిడాక్టర్ సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

# చదరంగం క్రీడాకారిణి కి ఆర్థిక సహాయం అందించిన స్వర్గీయసబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ "ధాత్రి"

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి 11 నిజం చెప్తా న్యూస్ అనపర్తి జడ్పిటిసి శ్రీమతి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించిన ధాత్రి ట్రస్ట్ నిరుపేద చదరంగ క్రీడాకారిణి , ఆర్బిటర్ బోను లలిత నాగ వరహాలు కు స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ "ధాత్రి" సమకూర్చిన 28 వేల రూపాయల ఆర్థికసహాయ చెక్ ను అనపర్తి జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి చేతుల మీదుగా మంగళవారం పాలమూరులోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండపేట కు చెందిన నిరుపేద చదరంగ క్రీడాకారిణి బోను లలిత నాగవరహాలు పాల్గొన్న అనేక చదరంగ పోటీలలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించారని2020 సంవత్సరంలో నేషనల్ ఉమెన్స్ చదరంగం పోటీలలో మూడవ బహుమతి సాధించారని, ఈమె చెస్ ఆర్బిటర్ కూడా పనిచేస్తున్నారని, నేషనల్ సీనియర్ ఆర్బిటర్ మరియు కోచ్ కావాలనే ఉద్దేశంతో ఆల్ ఇండియా సెస్ ఫెడరేషన్ 2024 డిసెంబర్ 21వ తారీఖున నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వరహాలు పిడే ఆర్బిటర్ మరియు కోచ్ పరీక్షకు సన్నద్ధం అవుతున్నారని, ఈమె ఆశయానికి ఆర్థిక పరిస్థితి ఆటంకంగా మారాయని ఈమె ఆశయాన్ని ప్రోత్సహించాలనే పరీక్ష కోచింగ్ మరియు ఫీజుల నిమిత్తం 28 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి తరపున ఏర్పాటు చేశామనిఅన్నారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలనేది కూడా ట్రస్ట్ ఉద్దేశమని కృష్ణారెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లిడి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గూడూరు నుంచి తిరుమల కి బస్సులను ఏర్పాటు చేయండి



### - గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం అసెంబ్లీ సమావేశంలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ తన గళాన్ని వినిపించారు. గూడూరు నుంచి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమల కి బస్సులను ఏర్పాటు చేయాలని శాసనసభలో ప్రసంగించడం జరిగింది. గతంలో గూడూరు డిపో నుండి, గూడూరు నుంచి తిరుమల కి 15 నుంచి 20 బస్సులు నడిచేవన్నారు. గూడూరు పెద్ద రైల్వే జంక్షన్ అని, ఇక్కడి నుంచి వివిధ రాష్ట్రాల వారు, వివిధ ప్రాంతాల వారు తిరుమలకి బస్సులలో వెళ్లేవారని, ఎక్కడి నుంచి భక్తులు వచ్చినా, ఏ సమయంలో వచ్చినా, గూడూరు రైల్వే స్టేషన్ దగ్గర నుండి తిరుమల కి బస్సులు ఉండేవని, కానీ ప్రస్తుతం ఒక్క బస్సు కూడా గూడూరు నుండి తిరుమల కి నేరుగా వెళ్లడం లేదు అన్నారు. రైల్వే జంక్షన్ నుండి తిరుమల కి వెళ్లాలంటే ప్రయాణికులు, వెంకటేశ్వర స్వామి భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారని సభలో ఆయన ప్రస్తావించారు. గత వైసిపి ప్రభుత్వంలో పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి గూడూరు బస్సు లన్నీ రద్దు చేసి, పుంగనూరుకి వేయించుకున్నారన్నారు. ఆ రద్దు చేసిన బస్సు లను మళ్ళీ గూడూరు నుండి తిరుమల కి, నడపాలి అని ఆయన కోరారు. అలాగే మన కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సహకారం తో 15 బస్సులను గూడూరు డిపో కి మంజూరు చేయడం, వాటిని తాను ప్రారంభించడం కూడా జరిగిందని అసెంబ్లీలో తెలిపారు. ఆ బస్సులు అన్నీ గూడూరు నుండి తిరుపతి కి మాత్రమే నడపటం జరిగింది. కానీ అవి కూడా మూడు నాలుగు రోజులు నుండి రోజు కి ఒక్కో సర్వేస్ కి దాదాపు 30వేల రూపాయలు ఆదాయం వచ్చే బస్సులు అన్నీ ఆపేయడం జరిగింది అని ఇది చాలా బాధాకరం అని, ఇది కావాలని సంబందించిన అధికారులు చేయడం మంచి పని కాదు అని తెలిపారు. దీనికి కారణమైన ఆర్టీసి అధికారులపై తగు చర్యలు తీసుకొని, వెంటనే గూడూరు నుండి తిరుమల కి బస్సులు ఏర్పాటు చేయాలనీ మరీ మరీ కోరుకుంటున్నాను అని ఆయన సభలో తెలిపారు. గూడూరు ప్రజల కోరిక ని అసెంబ్లీ లో వినిపించిన గూడూరు ఎమ్మెల్యే కి గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు, బీజేపీ టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు, అన్నీ వర్గాల ప్రజలు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేసారు.

# కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

### - ట్రంప్ దూకుడు నిర్ణయాలతో అనిశ్చితి
### - మరోవైపు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్ డౌన్ భయాలు
### - ఒక్కరోజులో రూ.349 లక్షల కోట్ల సంపద ఆవిరి

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి. నాస్డాక్, డౌజోన్స్, ఎస్ అండ్ పీ వంటి సూచీలు భారీగా పతనం అయ్యాయి. నాస్డాక్ 4 శాతం, డౌజోన్స్ 1.3 శాతం, ఎస్ అండ్ పి 2.5 శాతం నష్టాలు చవిచూశాయి. ఏకంగా రూ.349 లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ట్రంప్ సన్నిహితుడు ఎలాన్ మస్క్ కు చెందిన టెస్లా షేర్లు సైతం 15 శాతం మేర కుదేలైంది. అమెరికా సమాఖ్య ప్రభుత్వ షట్ డౌన్, ట్రంప్ దూకుడు నిర్ణయాలు మార్కెట్ ను కుదిపేస్తున్నాయని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కాగా, అంతర్జాతీయంగా బలహీన సంకేతాల నేపథ్యంలో, నేడు భారత స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ కార్డు ప్రయోజనాలు పొందాలి : మల్లాడి...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 11:- అసంఘటిత రంగంలో పనిచేస్తున్న చేతి వృత్తులవారు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైలర్లు, ఇళ్ల వద్ద పనిచేసే మహిళలు, డెలివరీ బాయ్స్, గుర్తింపు లేని కార్మికులు అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ - శ్రమ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని పథకం ప్రయోజనాలు పొందాలని కాకినాడ జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఆ శాఖ అధికారులతో ఈ శ్రమ పథకం ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గొప్ప వరం లాంటిదని, గుర్తింపు లేని పనులకు నమోదు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇస్తుందని, ఇది దేశంలో ఎక్కడైనా చెల్లుతుందన్నారు. అంతే కాకుండా ఈ పథకంలో 2 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ శ్రమ కార్డు నమోదు విషయంలో సూచనల కోసం మల్లాడి ట్రస్ట్ ను సంప్రదించవచ్చని



తెలిపారు. మన ప్రధాని మోదీ, రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ఆద్వర్యంలో కార్మికుల సంక్షేమానికి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని కార్మికులు, కర్షకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఎన్.బుల్లి రాణి, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్లు రావు, వంశీకృష్ణ, మూర్తి, అటెండర్లు శ్రీను, కుమార్, లత, తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు సొమ్ముతో సొంతిల్లు సాకారానికి ఊతం

### - నాడు ఊళ్లు కడుతామని ఊదర గొట్టి, నట్టేట ముంచారు
### - జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 11చిలకలూరిపేట: 'కాలనీలు కాదు.. ఊళ్లే వస్తున్నాయి' అన్న జగన్ మాటలతో సొంతింటి కల సాకారం అవుతుందని ఆశించిన పేదలకు ఇక్కట్లే మిగిలాయని, గృహ నిర్మాణలు పూర్తి కాక మొండి గోడలే దర్శనమిస్తున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జనవాసాలకు దూరంగా సెంటు స్థలం కేటాయించి, ఊర్లు ఏర్పాటు అవుతున్నాయని గొప్పలు చెప్పుకున్నారని, నేటికీ గృహ నిర్మాణలు పూర్తికాక, గృహ ప్రవేశాలు చేయలేక. చేసిన అప్పులు తీర్చలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి గృహ నిర్మాణ లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం నిర్మాణ వ్యయం పెంచి ఆదుకోవడం హర్షనీయమన్నారు. నాడు పేదల సొంతింటి కల ..కలగానే మిగిలింది..ఐదేళ్ల వైసీపీ హయాంలో ఊర్లు నిర్మిస్తామంటూ బీరాలు పలికి పేదలకు చుక్కుల చూపించారని బాలాజి గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణ సామగ్రి రెట్టింపు కావడంతో పేదల సొంతిళ్లు కలగానే మిగిలిందని,ఇళ్లు మంజూరు అయినా ఐదేళ్లుగా కనీసం నిర్మాణం పూర్తి చేసుకోలేని దుస్థితి ఏర్పాడిందన్నారు. లే అవుట్లలో



కాంట్రాక్టర్లకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణాలు సైతం బిల్లులు తీసుకొని మధ్యలోనే ఆపేశారని,చిలకలూరిపేట నియోజకవర్గం లో మంత్రి విడదల రజని కూడా పేదలకు ఇళ్ళు కట్టిస్తామని భూముల కొనుగోలులో అంతులేని అవినీతి చేసారని వెల్లడించారు. పెరిగిన ధరలతో పేదలు అప్పులతో మరింత కుదేలు అయ్యారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇళ్ల నిర్మాణాలపై పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతోందని. పేదలకు సొంతిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ఎస్సీ, ఎస్టీలతోపాటు చేనేతలకు అదనంగా ప్రయోజనం చేకూర్చాలని నిర్ణయించారని తెలిపారు. గత వైసీపీ హయాంలో కేవలం రూ. 1.80 లక్షలు మాత్రమే ఇంటి నిర్మాణానికి మంజూరు చేశారని గుర్తు చేశారు.కొత్తగా ఇళ్లు నిర్మాణాలు చేసుకొనే వారికి కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు అదనంగా ఎస్సీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, చేనేతలు, బీసీలకు రూ. 50వేల చొప్పున అదనపు సాయం అందజేయనున్నారని వెల్లడించారు.

# పారిశుధ్య నిర్వహణలో శానిటరీ సెక్రటరీల పర్యవేక్షణ నిల్....

### - కార్యాలయాలకే పరితమితం..
### - జావాబుదారీతనం కొరవడి..
### - శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీల నిర్లక్ష్యం.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 11చిలకలూరిపేట: పారిశుధ్య నిర్వహణలో కీలకంగా ఉన్న శానిటరీ సెక్రటరీల పనితీరుపై ఇటు అధికారులు, అటు ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పలు విధులు కేటాయిస్తూ శానిటరీ సెక్రటరీల వ్యవస్థను ఏర్పాటు చేసింది. చిలకలూరిపేట పట్టణ పరిధిలో 28 సచివాలయాల పరిధిలో 28 మంది శానిటరీ సెక్రటరీలుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారు తాము ఎవరికీ జవాబుదారి కానట్టు వ్యవహరిస్తూ వారికి కేటాయించిన విధులను సైతం నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయ శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీల నిర్లక్ష్యం కారణంగా పట్టణ పారిశుధ్యం అధ్వాన్నంగా తయారౌతుంది. శానిటరీ సెక్రటరీలు కార్యాలయా లకే పరిమతమవడంతో పర్యవేక్షణ కొరవడింది.

### కార్యాలయాలకే పరితమితం...

గత ప్రభుత్వ హయాంలో వార్డు సచివాలయ శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలుగా విధుల్లో చేరారు. ఇలా విధుల్లో చేరిన మూడేళ్లు కేటాయించిన వార్డుల్లో శానిటరీ పనుల పర్యవేక్షణ విధులు నిర్వహించారు. శానిటరీ సెక్రటరీలు రోజూ ఉదయం 5 గంటలకు వెళ్ళి వర్కర్లకు యాప్‌లో హాజరు నమోదు చేసి రోడ్ల స్వీపింగ్, డ్రైన్‌క్లీనింగ్ పనులు అప్పగించి పర్యవేక్షించే వారు. ప్రతి గృహానికి మున్సిపల్ చెత్త వాహనం వెళ్ళి చెత్త సేకరణ చేస్తున్నదీ లేనిదీ పర్యవేక్షించేవారు. తడి,పొడి చెత్తపై అవగాహన చేపట్టేవారు. వ్యర్థాలను సెకండరీ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ ద్వారా సేకరించేలా చూడటం, ఓడబ్ల్యూ ఎంఎస్ డ్యాష్ బోర్డును సక్రమం గా పర్యవేక్షిస్తూ సేవలోని అంతరాలను పూర్తి చేయడం, హాని కలిగించే ప్రాంతాలను తనిఖీ చేయడం, జంతుకళేబరాలు, గుర్తు తెలియని వారి మృతదేహాలు గురించి ఫిర్యాదులు స్వీకరించటం సమస్యలు పరిష్కరించాలని విధుల వీరి చార్జ్ తెలుపుతోంది. సచివాలయానికి ఉదయం 10 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో టెక్నికల్ సర్వీసులైన జనన, మరణ ధృవపత్రాల జారీ, ట్రేడ్‌లైసెన్సు, ఎన్‌ఓసీ సర్టిఫికెట్ మంజూరు విధులను మాత్రమే తాము నిర్వహిస్తామని కొంతమంది తెగేసి చెబుతున్నారు. పట్టణ పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ. ప్రతి రోజూ పారిశుధ్య పనులు నిర్వహిస్తేనే ప్రజారోగ్యం మెరుగ్గా ఉంటుంది. ఈ దిశగానే పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తుంటారు. అయితే శానిటరీ సెక్రటరీలు తాము సెలవు దినాల్లో, పండుగ రోజుల్లో పనిచేయమని గతంలోనే స్పష్టం చేశారు. దీంతో పారిశుధ్య పనుల పర్యవేక్షణ బాధ్యత,




హాజరు నమోదు పనులకు పారిశుధ్య సెక్రటరీలు దూరంగా ఉంటున్నారు. ఇకనైన పారిశుధ్య సానిటరీ సెక్రటరీలపై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి పారిశుధ్య నిర్వహణకు బాటలు వేయాలని ప్రజలు కోరతున్నారు.

# పీ-4- సర్వేకు సహకరించాలి...

**- ఈ సర్వేతో ఏ పథకాలు తొలగించరు**
**- పేదలను ఆర్థికంగా సంప న్నులను చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం**
**- మున్సిపల్ కమిషనర్ పిశ్రీహరిబాబు**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:11చిలకలూరిపేట:రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించి ప్రతి ఇంటా 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' ఉండాలని ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు సంకల్పించారని, ఇందులో భాగంగానే ఆర్థిక అసమానతలను తొలగించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని సదాశయంతోపబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్(పీ-4) సర్వేకు శ్రీకారం చుట్టారని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు పురపాలక సంఘ పరిధిలో సర్వే కొనసాగుతుందని చెప్పారు. ఇందు కోసం సర్వే సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు వారు అడిగిన వివరాలు చెప్పి సహకరించాలని సూచించారు.పథకాలు తొలగిస్తారన్న అపోహలు ఉన్నాయని,ఈ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. పీ-4. ఈ పథకం కింద.. అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనుందని,. 20 శాతం మందికి ఈ పీ-4ను అమలు చేయనున్నారని వెల్లడించారు. .పేదలను ఆర్థికంగా కొంత మేరకు సంపన్నులను చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజలు అపోహలు వీడి సర్వేకు సహకరించాలని కోరారు.

# సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు చేయాలి



**- ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 11, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలో 30 వ వార్డులోని హనుమంతరావు నగర్ కాలనీలో సావిత్రిబాయి 128వ వర్ధంతి సభ ఐద్వా పట్టణ కార్యదర్శి చాగంటి భాగ్యమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కాలనీలో సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా, అంటరానితనానికి వ్యతిరేకంగా, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, ఆడవాళ్లకు చదువు ఉంటే సమాజంలో హక్కులు సాధించవచ్చు అని గ్రహించి ఆడవాళ్లకు పాఠశాలలోనెలకొల్పారన్నారు, రాబోయే రోజుల్లో మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని దినాలు చేయాలని కోరారు ఇంకా ఈ సమావేశంలో మహిళా సంఘం పట్టణ కమిటీ సభ్యురాలు వాంకుడోత్ రమాదేవి, శేషం కలమ్మ, తిప్పర్తి మిన్నమ్మ, మాదాసు రమణ, గుర్రాల గట్టమ్మ, వడ్లకొండ రజిత, అంబాల రేణుక, వంకాయల పార్వతి, బత్తుల సుమలత, రావుల రాజమ్మ, కావడం జ్యోతి, బొల్లంపల్లి లక్ష్మి, టేకులపల్లి లక్ష్మి, కందుల మౌనిక, దానబోయిన వెంకటమ్మ, ఎస్కే జహీధా బానమిన అన్నపూర్ణ, కమలమ్మ, తేలకలపల్లి లక్ష్మి, కావటం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# క్లాసికల్ బేసిక్ డాన్స్ లో బిట్స్ విద్యార్థుల ప్రతిభ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 11: భూపాలపల్లి కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని విద్యార్థులు 'రెన్ స్టార్ డాన్స్ అకాడమీ జయశంకర్ భూపాలపల్లి' వారు నిర్వహించిన క్లాసికల్ బేసిక్ కాంపిటీషన్ లో జూనియర్ మరియు సీనియర్ విభాగంలో బిట్స్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. జూనియర్ విభాగంలో ఒకటవ తరగతి చదువుతున్న యు.వినిషా రెండవ స్థానం మరియు మూడవ తరగతి చదువుతున్న యం.గీతిక మూడో స్థానంలో నిలిచారు. అలాగే సీనియర్ విభాగంలో నాలుగవ తరగతి చదువుతున్న ఎ. శ్రీక్షిత ఏడవ స్థానంలో నిలిచింది. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ ను అందించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వాళ్లలో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రతి ఒక్కరూ వారికి నచ్చిన విభాగాలను ఎంచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. అలాగే గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ, విద్యార్థులకు సహకరించినందుకు గాను ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేకరి పై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి


**- అన్నవరం పి.ఎస్ లో కేసు నమోదు**
**- తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన శంఖవరం పాత్రికేయులు**
**- ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్...**



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): ఈ నెల 5వ తేదిన కాకినాడ జిల్లా, అన్నవరం, మండపం గ్రామాల సరిహద్దులో అక్రమ రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న ఒక పత్రిక, ఛానల్ విలేకరి వెళ్ళగా, ఆ విలేకరి పై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన శంఖవరం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బాధిత విలేకరికి మద్దతుగా మంగళవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు, ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి హరినాథ్ ఆధ్వర్యంలో శంఖవరం మండలం పాత్రికేయులు బాధిత విలేకరి శ్రీనివాస్ తో కలిసి మట్టి మాఫియాకు చెందిన బండారు సురేష్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శంఖవరం తహశీల్దార్ తాతారావుకు వినతిపత్రం అందజేశారు. అన్నవరంలో మట్టి, గ్రావెల్ మాఫియా చెలరేగి పోతుందనడంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలే నిదర్శనంగా చెప్పుకోవచ్చుని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు అన్నారు. ఎందుకంటే గడిచిన నెలలో మట్టి మాఫియా అన్నవరంలో ముస్లింలకు చెందిన స్మశాన భూమిలో మట్టి తవ్వేయడంతో పలు కళేబరాలు సైతం మట్టితోపాటు బయటపడడంతో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీనితో ముస్లిం సంఘాలు తీవ్ర ఆందోళన, నిరసనచేపట్టారని ఆయన వివరించారు. ఇది మరువక ముందే టిడిపికు చెందిన బండారు సురేష్ అనే వ్యక్తి అన్నవరంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లోనూ, పుష్కర, పోలవరం కాల్వల మట్టిని రాత్రి వేళ్ళలో తరలిస్తుండడంతో అన్నవరంకు చెందిన విలేకరి మామిడి శ్రీనివాస్ తన ఛానల్ లో ప్రసారం చేసేందుకు మట్టి దోపిడిని చిత్రీకరిస్తుండగా బండారు సురేష్ నోటి దురుసుగా మాట్లాడుతూ, చిత్రీకరించేందుకు వీలులేనివిధంగా ప్రైవేటు పార్టులను చూపిస్తూ సదరు విలేకరి శ్రీనివాస్ ను బెదిరింపులకు గురిచేయడం బాధాకరమని ఆయన అన్నారు. సహజ వనరులన్నీ దోపిడి మయంగా మారిపోయి, అడ్డు వచ్చిన వారందరినీ భయభ్రాంతులకు గురిచేయడమే పనిగా గ్రావెల్ మాఫియా పెట్టుకున్నారని ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే హరినాథ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలు ఎన్నో ఆశలతో సంక్షేమ పాలన అందిస్తారనే ఆకాంక్షతో ఎదురుచూస్తుండగా, కూటమి నేతలకు వైసిపి రక్తం ఎక్కిందో లేక వారి గాలి వీరికి సోకిందో ఏమోగాని, యధా రాజా... తదా ప్రజా... అన్న రీతిలోనే వీరి పాలన, దోపిడి అంతా యధా తథంగానే ఉందనడంలో ఎటువంటి సందేహం లేదని అధ్యక్షులు హరినాథ్ విమర్శించారు. ఎందుకంటే ఎవ్వరైనా ప్రశ్నిస్తే... వారి హయాంలో మీరు ఏమి చేసారు, ఇప్పుడు మేము చేస్తేనే తప్పా అనే రీతిలో కూటమి నేతలు తిరిగి ప్రశ్నించే స్థాయికి వచ్చారని, దీనికి ఉదాహరణే అన్నవరం విలేకరుపై జరిగిన సంఘటన నిదర్శనం అని ఆయన అన్నారు. బాధిత విలేకరి శ్రీనివాస్ అవమానకర, అమానవీయ ఘటన పై అన్నవరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, సెక్షన్ 126/2, 115/2, 351/2 లతో కేసు నమోదు చేసారని, అలాగే ఘటన ప్రాంతంలోని ఒక జెసిబి, ఒక టిప్పర్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు యు వెంకటరమణ, రేలంగి దొరబాబు, బైరా రామారావు, నక్కా శ్రీనివాసరావు, పర్వత రామకృష్ణ, దూది సూర్య, సకిరెడ్డి గోవిందు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉండి విద్యార్థులకు రూ.6,500 కోట్లు ఎగ్గొట్టిన జగన్, ఇప్పుడు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు


**- మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:11- నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన అవినీతి పరుల్ని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నా : ప్రత్తిపాటి.- 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యేలా చేయడమే జగన్ విద్యారంగంలో సాధించిన ప్రగతి : పుల్లారావు.- పీ ఆర్సీ అడిగిన ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడి మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ఘనత జగన్ ది : పుల్లారావు.- రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర విద్యారంగంలో నూతన సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం చుట్టారు : పుల్లారావు విద్యార్జనతో ఎందరో సామాన్యులు, అసామాన్యులుగా ఎదిగారని.. ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఏ.పీ.జే. అబ్దుల్ కలామ్, నీలం సంజీవరెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులే అందుకు నిదర్శమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర విద్యారంగం-ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో ఎవరూ చేయని నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు.. జగన్ హయాంలో 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు." ప్రముఖ తత్వవేత్త అరిస్టాటిల్ ఒక సందర్భంలో సమాజంలోని సభ్యుడిగా అన్ని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా తన లక్ష్యాలను నెరవేర్చుకునే ఏకైక ప్రక్రియ విద్య అని అభిప్రాయడ్డారు. అటువంటి కీలకమైన విద్యాశాఖను యువనేత, డైనమిక్ లీడర్ నారాలోకేశ్ నిర్వహిస్తుండటం శుభపరిణామం. గత రెండు దశాబ్దాల్లో ఎవరూ చేయని విధంగా విద్యారంగంలో నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు. అంతా బాగుందని నమ్మించే ప్రయత్నం చేయకుండా, గత ప్రభుత్వ లోపాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ లోకేశ్ ముందు కెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి హాయాంలో 12 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అయ్యారని తెలిశాక ఆశ్చర్యపోయాము. అంతటి దరిద్రపు పాలన గత ముఖ్యమంత్రి చేయబట్టే 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. 587 పాఠశాలలు మూతపడేలా, 1365 ఎయిడెడ్ విద్యాసంస్థలకు తాళాలుపడేలా గతప్రభుత్వం వ్యవహరించిందన్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టడం, వారితోనే మరుగుదొడ్లు శుభ్రం చేయించడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం ద్వారా జగన్ వారిపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు. పీఆర్సీ అడిగారని లాఠీఛార్జ్ చేయించాడునెలలో 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం...ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ అమల్లో మార్పులకు శ్రీకారం చుట్టి, ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు చేయడం లోకేశ్ చిత్తశుద్ధికి నిదర్శనం. గత ముఖ్యమంత్రిలా మాట ఇచ్చి తప్పకుండా, ఈ ప్రభుత్వం ఈ నెలలోనే 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహించనుండటం లోకేశ్ పనితీరుకు నిదర్శనం. జగన్ తీసుకొచ్చిన చీకటి జీవో 117 రద్దు చేసి దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన 788కోట్లను ఈ ప్రభుత్వం విద్యార్థులకు అందించింది. అమ్మఒడి పేరుతో జగన్ తల్లుల్ని వంచించి, చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తానని నమ్మబలికి చివరకు విద్యార్థుల సంఖ్యలో, చెల్లింపుల్లో కోతలు పెట్టాడు. జగన్ లా కాకుండా తల్లికి వందనం మే నెల నుంచి కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలుచేయనుంది. విద్యార్థులకు 6,500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర బకాయిలు ఎగ్గొట్టిన జగన్, ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు...పాఠశాలల భవనాలకు రంగులు వేసి వేలకోట్లు దిగమింగిన వైసీపీ ప్రభుత్వం, విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కూడా కల్పించలేదు. జీవో 77 తో పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ రద్దుచేసిన ఘనత కూడా జగన్ దే. 6,500 కోట్లకు పైగా విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెట్టిన జగన్ సిగ్గులేకుండా ధర్నాలకు పిలుపునిస్తున్నారు. విద్యార్థుల కిట్లు, చిక్కీలు, కోడిగుడ్ల సరఫరాలో కూడా అవినీతికి పాల్పడిన ఘన చరిత్ర జగన్ ది. గత ప్రభుత్వంలో కంటే 30శాతం తక్కువ కు టెండర్లు రావడం ఈ ప్రభుత్వంలో జరిగింది. ఇవన్నీ గమనించాక నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నాను. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అమలుకోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి విద్యార్థుల జీవితాలు బాగుపడనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని, ఆశల్ని నిజం చేసేలా లోకేశ్ విద్యాశాఖ ను సమర్థవంతంగా నిర్వహిస్తుండటం ప్రజలకు గర్వకారణం." అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# మండిపోతున్న ఎండలు..

**- రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది ప్రజల అప్రమత్తంగా ఉండాలి**
**- జాగ్రత్తలు వహించాలి డా. రవి నాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 11 నిజం న్యూస్ ప్రథమ చికిత్స పై అవగాహనా గురించి మరిపెడ వైద్య అధికారి డాక్టర్ రవి ప్రజలు తీసుకో వలసిన జాగ్రత్తల పై పలు సూచనలు తెలియజేసారు.ఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రమం డల నాడి వ్యవస్థ దెబ్బ తినడం వలన వడదెబ్బ వస్తుంది. శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40% మరణాలు సంభవిస్తాయి. ఇది చాల ప్రమాదకరమైనది.వేసవి కాలములో సాధారణ%శీ%గా అపాయానికి గురి చేసేది వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంది. కనుక వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందించాలి.ముఖ్యలక్షణాలు తలనొప్పి,తలతిరగడము,నాలిక ఎండి పోవడము/ పిడచ కట్టుకుపోవడము /చెమట పట్టుకుండుట,ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం,మగత కలవరింతలు, ఫిట్స్,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ముఖ్య కారణాలు శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం, శరీరం ఎక్కువ ఉష్ణాన్ని కోల్పోవడము.వడదెబ్బ తగలాగానే చేయవలసిన పనులు వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి, అతని శరీరం పై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి, ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్నితుడిచి, చల్లని గాలి తగిలేలా చూడాలి,రోగగ్రస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు మరియు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్. యస్ %-% ద్రావకాన్ని త్రాగించాలి.అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు. స్పృహ కోల్పోతే మాత్రము సమయం వృథా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి. వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ఉదాహరణ కు హెూటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు, రైతులు, నిర్మాణపనులు, ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు, రోడ్డుప్రక్కన వ్యాపారం చేయు చిరువ్యాపారులు మరియు ఎండలో ప్రయాణం చేసేవారు. గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు.ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధిక జాగ్రతలు తీసుకోవాలి.అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదా: గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహము కలవారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలుసాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గ%శీ%. నుండి 4 గం. వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి.వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి, నల్లని వస్త్రాలు ధరించకూడదు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయి. అది విషమ పరిస్థితి కి దోహదం చేస్తుంది. కనుక ఆల్కహాల్ సేవించరాదు.ఇంటి గదులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలను వాడి వేడిని తగ్గించవచ్చును. ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు వాడాలి.వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థితలలోమండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్ ని వెంట తీసుకోని వెళ్ళాలి.వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం/సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదు. వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చుటంలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదని డాక్టర్ రవి తెలిపారు.

## పప్పాపురం గ్రామంలో త్రాగునీరు ఇబ్బందిని గ్రహించి అధికారులతో సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏటూరునాగారం మార్చి11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆద్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రెడ్డి లక్ష్మీనారాయణ కారోబార్ రాజు తో పాప్కాపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామస్తులతో మాట్లాడి నీటి సమస్య ఎక్కడ ఉందని తెలుసుకొని వెంటనే గ్రామ కార్యదర్శి , ఆర్ డబ్ల్యూ ఈ.డి ఈ తో ఫోన్ లో మాట్లాడి 2 రోజుల్లో వాటర్ సమస్యను పరిష్కరించగలరని కోరారు,ఈ విషయమై డి ఈ సానుకూలంగా స్పందించినారు దీనిని పూర్తి బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శికి అప్పగించి, మరో రెండు రోజులలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారంచేలాగా చూస్తామన్నారు.అదేవిధంగా గ్రామంలోని కరెంటసమస్య,గ్రామస్తులు,పార్టీ అధ్యక్షుడు దృష్టికి తీసుకొని వస్తే కరెంటు ఏ ఈతో మాట్లాడి వీధిలైట్ల లైను హెర్త్ ప్రాబ్లం వల్ల కట్ అవుతుందని అందుకు వీధిలైట్లు వెలగడం లేదని, వీధిలైట్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. అందుకు కరెంటు స్పందించి వెంటనే అట్టి సమస్యను పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెన్నూరు బాలరాజు,మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, ఏటూరు నాగారం టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, పెద్ది రాజబాబు, మండల మహిళా నాయకురాలు బంటు ఉదయ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ నిలువెత్తు బంగారం సమర్పన



ఏటూరునాగారం(తాడ్వాయి) మార్చి11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంత్రి సీతక్క, శ్రీ సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ కీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం



తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.అయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్, ఏటూరు నాగారం, ఐటీడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, తదితరులున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష సెంటర్ వద్ద షి టీమ్స్ డేకాయ్ ఆపరేషన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 11,( నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ , ఆదేశానూసరంగాపరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిలను షీ టీం సిబ్బంది మంగళవారం పట్టుకున్నారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం టిఎస్ మోడల్ స్కూల్ వద్ద విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టాలు చేస్తున్న ఆకతాయిలను షి టీమ్స్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని షి టీమ్స్ ఆఫీస్ కు తీసుకోవచ్చి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది. ఎవరైనా విద్యార్థులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డైల్100 షి టీమ్స్ నెంబర్ 8712656935, ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే కి వినతి.**

**- రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.**

**- ఎస్ఎంహెచ్ హాస్టల్స్ కి సొంత భవనాలు ఏర్పాటు చెయ్యాలి.**

**- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి11: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే జిఎస్ఆర్ కి విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలో ఎస్ఎంహెచ్ హాస్టల్ కు సొంత భవనాలు వెంటనే ఏర్పాటు చేయాలని, తదితర అంశాల పైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు కు గురుకులాలకు కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దాంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మేస్ చార్జీలు పెంచామని ప్రకటించింది కానీ అవి అమలు కాలేదలన్నారు. గత కొన్ని సంవత్సరాలు కాలం నుంచి హాస్టల్స్ మేస్ బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు, గత ఆరు సంవత్సరాల నుండి వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదన్నారు. తక్షణమే బకయలను విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చాలీచాలని నిధులతో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఈ సందర్భంగా అన్నారు. కావున ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. వెంటనే ఈ కింది డిమాండ్లను నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. 1.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. 2.ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలి. 3.పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచాలి. 4.గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న హాస్టల్స్ మేస్ బిల్లులు కాస్మోటిక్ బిల్లులు



విడుదల చేయాలి దుప్పట్లు యూనిఫార్మ్ ట్రంక్ పెట్టెలు ప్లేట్లు గ్లాసులు అందించాలి. 5.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వృత్తి విద్య కోర్సు కళాశాలను ఏర్పాటు చేయాలి. 6.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బీఈడీ కళాశాల ఏర్పాటు చేయాలి. 7.జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. 8.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం తక్షణమే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ సకినాల వికాస్ పాల్గొన్నారు.

# భీమ్ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ...

ఏటూరునాగారం(ములుగు) మార్చి11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో స్వేరోస్ పవిత్ర మాసం జ్ఞానం కోసం భీమ్ దీక్ష 2025 మార్చి 15న నేలకొండపల్లి బౌద్ధ ధామంలో ప్రారంభమయ్యే భీమ్ దీక్ష గోడపత్రికను ములుగు జిల్లా కేంద్రం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ములుగు జిల్లా కమిటీ అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి ముదిరాజ్ కి ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణకు ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల ములుగు జిల్లా ప్రజాసంఘాల నేత ముంజల బిక్షపతి గౌడ్ హాజరై పోస్టల్ ఆవిష్కరణ చేశారు.స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల మాట్లాడుతూ జ్ఞానం కోసం భీమ్ దీక్ష సేవ పవిత్ర మాసం మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్ష మహనీయుల ఘనంగా నివాళులర్పిస్తూ మన గతాన్ని పరివర్తన పరిశీలిస్తూ మన ఉజ్జల భవిష్యత్తు మన కళ్ళ ముందు గదలాడుతున్నయని ఈ కుళ్ళు కుళ్ళిపోయిన సమాజాన్ని వ్యవస్థను మార్చడానికి మన వంతు కర్తవ్యం గా జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలకున్న స్వేరోధర్మచారాలు పాటిస్తూ ప్రస్తుత సమాజంలో జీవిస్తున్న కడుపుడి వాడు మొదటివాడు కావడానికి మహనీయులు పరివర్తన కలిగి మన జాతుల ఆత్మగౌరవంతించాలని మనమందరం ఉన్నత విద్యావంతులై సంజు వచ్చిన అవకాశాలను అందుకుంటునే సరికొత్త అవకాశాలను సృష్టించుకుని మనం తెలుసుకున్న రంగాల్లో ఉన్నత శిఖర్లకు అందుకోవడానికి అద్భుతమైన బాటలు వేశారని మహనీయులను బాటలో గౌతమ బుద్ధుడు సంత్ కబీర్ సంత్ రవిదాస్ చత్రపతి శివాజీ మహారాజ్ లాహొజిపాల్కే తిబాబులే సావిత్రిబాయి పూలే సాహు మహారాజ్ సేవాలాల్ నారాయణ గురు పెరియార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత రమాబాయి కొమరం భీమ్



అన్నావురే గుర్రం జాషువా మాన్యవర్ కాన్సిరాం లాంటి మహనీయులు సామాజిక కవులు పోరాట యోధులు వేసిన అనేక సన్మార్గ ప్రవచనాలు యుద్దాలను ఉద్యమాల ధర సామాజిక న్యాయ పరివర్తన కలిగించి మన జాతర ఆత్మగౌరవ నింపాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్నటువంటి జ్ఞాన ప్రవచనాలు ముందుకు తీసుకుపోవాలని స్వేరో నెట్వర్క్ జ్ఞాన సమాజాన్ని నిర్మాణం కోసం నవనిర్మాణ నంది పలుకుతుందని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల తెలియజేశారు ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ పరం పవిత్ర మాసం మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు పవిత్ర మాసం మహనీయుల చరిత్ర వారి త్యాగాలను ఆలోచన ప్రస్తా పరిస్థితుల్లో నిర్వహిస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తీసుకెళ్లడానికి స్వేరో భావజాలం పరమ పవిత్రమైన అక్షరము ఆరోగ్యం ఆర్థికం విధానాలపై ఆధారపడి రాబోయే రోజుల్లో నవ తరానికి నవ సామ్రాజ్యాన్ని నిర్మించాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఉన్నతమైన ఆలోచన విధానం అమలు చేస్తున్నారని అందుకు మన అందరం కూడా అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలందరూ కూడా స్వేరోయిజం విశ్వ వ్యాప్తికి సహకరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోరిక రజిత జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ పాషా కోశాధికారి యూసుఫ్ అధికార ప్రతినిధి డాంగి నాయక్ సహాయ కార్యదర్శి నేరెళ్ల శ్రీకాంత్ కిషన్ జిల్లా రాజకుమార్ నాయక్ స్రవంతి వీర్ నాయక్ జోష్న విజయేందర్ రాము స్వేరో ప్రవళిక అపర్ణ గడ్డమీది అశోక్ మట్టేవాడ రాజు ములుగు జిల్లా సీనియర్ మెప్మా జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ఆర్ ఎస్ పి ఆర్మీ ఇంచార్జ్ అమ్మఒడి శ్రీనివాస్ సీనియర్ స్వేరోస్ పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పన్నులు తగ్గించాలని బాధితుల ఆవేదన

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 11 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలతో పోలిస్తే మరిపెడ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను రెట్టింపుగా నిర్ణయించారని, ఆ పన్నును తగ్గించాలని కోరుతూ దీనితో ఇతర పట్టణాలతో పోలిస్తే మరిపెడ పట్టణవాసులకు ఆస్తి పన్ను రెట్టింపుగా చేయడంతో ఆర్థికంగా భారంగా మారిందనిమరిపెడ మున్సిపల్ కేంద్రంలో ని ఆస్తి పన్ను బాధితులు వాసవి క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కూడా మరిపెడ మున్సిపాలిటీకి కంటే తక్కువ పన్నులు చెల్లిస్తున్నారు ఈ హెచ్చుతగ్గులను సవరణలు చేసి మున్సిపాలిటీలో ఉన్న అన్ని నివాస వ్యాపార ల సర్వే చేసి మరల ఆస్తి పన్ను విధించాలని మున్సిపాలిటీ గృహ ఆస్తి పన్ను బాధితులు తెలియజేశారు ఈ సవరణ జరిగేంతవరకు పాత ఇంటి పన్ను ని వసూలు చేస్తే బాగుంటుందని బాధితులు తెలియజేశారు మున్సిపాలిటీలో ఉన్న అన్ని వ్యాపార గృహాలకు నివాస గృహాలలో కొంతమందికి మాత్రమే పన్నులు విధించి మిగతా వారికి పాత పద్ధతిని కొనసాగిస్తున్నారు అలా కాకుండా అందరికీ ఒకే విధంగా పన్నులు విధించాలని మున్సిపల్ అధికారులను ఎన్నోసార్లు విన్నవించిన వారు అడిగిన వారిపై కక్షపూరితంగా వ్యవహరించి పన్ను చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆస్తి పన్ను బాధితులు వారి ఆవేదన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వరరావు ఉప్పల వెంకటేశ్వర్లు వంగవీటి భద్రయ్య ఊరుకొండ రాకేష్ వి నాగరాజు బి సురేష్ కే మధు పి రమేష్ ఊరుకొండ శ్రీనివాస్ తల్లాడ మురళి గర్రెపల్లి వెంకన్న కోరుకొండ శ్రీనివాస్ కారంపూడి చెన్నయ్య కే ఉపేందర్ పాముల సురేష్ కారంపూడి



భద్రయ్య వై శ్రీనివాస్ వంగవీటి రాజ్ కుమార్ కారంపూడి వెంకటేశ్వర్లు ఆనబత్తుల వీరన్న తల్లాడ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రేక్ డౌన్ టీమ్లు ఏర్పాటు...

**- మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులందరికీ అంతరాయాలు తగ్గించడానికి యుద్ధ ప్రాతిపదిక పునరుద్ధరణ చర్యలు.**

**- ప్రకృతి వైపరీత్యాలు సాంకేతికంగా విద్యుత్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను తగ్గించడానికి బ్రేక్ డౌన్ టీమ్లు ఏర్పాటు.**

**- ఈ ఆర్ టి వాహనాల ద్వారా జిపిఆర్ఎస్ లొకేషన్ పరంగా వేగంగా వెళ్లి పరిష్కరించేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయి.**

**- ఈ వాహ వాహనాలలో సంబంధిత మెటీరియల్, ధర్మో ధర్మో కెమెరాలు, రంపాలు, టార్చ్ లైట్ లు, నిచ్చెనలు, ఇన్సులేటర్స్ ,కండక్టర్లు, కేబుల్స్ ఉంటాయి.**

**- జె, నరేష్. సూపరింటెండెంట్ ఇంజనీర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 11, (నిజం న్యూస్)మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులందరికి అంతరాయాలు తగ్గించడానికి, యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చెప్పట్టడానికి ఎమర్జెన్సీ రీస్టోర్ టీంల ను ఏర్పాటు చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె . నరేష్ పేర్కొన్నారు . ప్రకృతి వైపరీత్యాలు సాంకేతికంగా విద్యుత్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను తగ్గించడానికి, బ్రేక్ డౌన్ టీం లనుఏర్పాటుచేసుకున్నామని, ఈ ఆర్ టి వాహనాల ద్వారా జిపిఆర్ఎస్ లొకేషన్ పరంగా వేగంగా వెళ్లిపరిష్కరించేందుకు ఎంతగానో ఈ , ఈ ఆర్ టి (ఎమర్జెన్సీ రీస్టోర్ టీం) వాహనాలను ఉపయోగ పడుతున్నాయని తెలిపారు . ఇందులో సంబంధిత మెటీరియల్ అనగా ధర్మో విజన్ కెమెరాలు, రంపాలు, టార్చ్ లైట్లు, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు కేబుల్స్ మొదలైనవి ఉంటాయన్నారు . ఈ బ్రేక్



డౌన్ టీం లో ఆరుగురు సభ్యులు ఉంటారని 24/7 అందుబాటులో ఉంటరాని వివరించారు . అంబులెన్సు తరహాలో వెంటనే లొకేషన్ కు చేరుకొని సరఫరాను త్వరితగతినపునరుద్ధరించడానికి దోహదపడుతుందని వివరించారు .వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ఆహర్నిశలు కృషి చేస్తున్నామని , అందుకు తీసుకోల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు .

# దేశానికి రోల్ మోడల్‌గా కొండపర్తి గ్రామం నిలవాలి..







## - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.

ఏటూరునాగారంలితాడ్వాయి) మార్చి11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్నఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు.మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు.గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు



ఏటూరంనాగారం మార్చి11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ లు ఈరోజు జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాల లో " ప్రపంచ మహిళా దినోత్సవం " ను పురస్కరించుకొని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను, మధ్యాహ్న భోజన కార్మికులను, అంగన్వాడీ టీచర్స్, ఐ కె పి, వి వో, స్వయం సహాయక గ్రూపు సభ్యులను, ఘనంగా శాలువ మరియు మెమోంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, సభ్యులు కోడి వెంకట్, సమతా విభాగం కన్వీనర్ యమున,కో - కన్వీనర్ వై. అనిత పాల్గొన్నారు.




## బయ్యారంలో గంజాయి పట్టివేత..

బయ్యారం :మార్చి. 11.(నిజం చెపుతాం ) మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఉదయం సుమారు 9 గంటల సమయంలో బయ్యారం మెయిన్ సెంటర్ నందు బయ్యారం ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఒక బ్యాగ్ ను కలిగి ఉండడంతో అనుమానం వచ్చి వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి వారి సమక్షంలో ఆ బ్యాగును తనిఖీ చేసి చూడగా బ్రౌన్ కలర్ లో 10 బ్యాగులలో, గంజాయి ను కలిగి ఉండడంతో వెంటనే వాటిని పంచుల సమక్షంలోనే బయ్యారం మెయిన్ సెంటర్ నందు తూకం వేయగా సుమారు 20 కిలోల ఎండు గంజాయి కలదు. వీటి విలువ సుమారు పది లక్షల రూపాయల వరకు ఉండును. ఈ గంజాయి అమ్ముతున్న వ్యక్తుల పేర్లు తెలుసుకోగా, సంతోష్ నాయక్ వయసు 27 సంవత్సరాలు పత్రాపూర్ గ్రామం ఒడిశా రాష్ట్రం. మరొక వ్యక్తి పేరు తెలుసుకోగా అర్జున్ దాస్ వయసు 34 సంవత్సరాలు




సిరిసింగి గ్రామం ఒడిస్సా రాష్ట్రం అని చెప్పడంతో ఎస్ఐ గారి ఇద్దరిని పంచుల సమక్షంలో అదుపులో తీసుకొని గంజాయిని సీజ్ చేసి పిఎస్ కు తీసుకొని వచ్చి బయ్యారం ఎస్ఐ, దరఖాస్తు ఇవ్వగా గార్ల బయ్యారం సిఐ బి రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చిలుకూరు కలవొడ్డు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు



కోదాడ రూరల్ న్యూస్ చిలుకూరు, మార్చి 11 ( నిజం చెపుతాం )ఫాల్గుణ మాసం, మార్చి నెల 11వ తేదీ, 2 వ, మంగళవారం, ద్వాదశి తిథి, సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కి, మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారి కి చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కస్తూరి సత్యనారాయణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శుభాలు కలగాలని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీరామ నామం పలుకుతూ , ఉదయం స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు పూజలు, తమలపాకులు తో ఆకు పూజలు నిర్వహించారు. ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య ఆశీస్సులు తో భక్తులు అందరికీ సకల శుభాలు కలగాలని ఆశీర్వదించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో కస్తూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు అన్నదానం కొరకు సహకారం అందించారు. ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయం అర్చకులు అన్నదాతలకు స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేసారు. ఆలయం ఛైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి, వీరభద్రం ,శ్రీనివాసరావు, లక్ష్మీ, రోజా భవాని, మంగమ్మ, సుజాత, పద్మ, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ నూతన ఎస్సీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన భూక్య మంగ్య నాయక్

స్టేట్ బ్యూరో, మార్చ్11, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, తానంచర్ల, చౌళ్ళ తండాలో నిరుపేద కుటుంబంలో జన్మించిన భూక్య మంగ్య నాయక్ తన విద్యాభ్యాసం మహబూబాబాద్, కొత్తగూడెం, హైదరాబాదులో కొనసాగించారు. 1989 లో పంచాయతీరాజ్ శాఖలో జే ఈ,గా మొట్ట మొదటి గా మరిపెడలో పదవీ బాధ్యతలు చేపట్టి సుదీర్ఘకాలం 14 సంవత్సరాలు తన మండల ప్రజలకు సేవలను అందించారు. తదుపరి భద్రాచలంలో ఈ ఈ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతిపై మహబూబాబాద్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఎస్ ఈ గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్



జిల్లా ప్రజలకు సేవ చేయటం తనకు ఎంతో ఆనందంగా ఉందని "నిజం" పత్రిక ప్రతినిధికి తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్



వేలేరు మార్చి 11(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన మొహమ్మద్ రఫీ తండ్రి "మౌలానా" మరణించగా మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి నివాళ్లు అర్పించి "మౌలానా" కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,కూరపాటి శ్రీకాంత్, సంపత్ ముస్లిం కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభుత్వ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి..

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 11 (నిజం చెపుతాం)మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారుసి.సి. రోడ్లు, పంచాయతీ కార్యాలయ భవనాలు, పాఠశాలల నిర్మాణం, మరమ్మతులు, అంగన్వాడి భవనాల్లో మౌలిక సదుపాయాలు తదితర పనుల పురోగతి పై పంచాయతీరాజ్ , ఈ.డబ్లు. ఐ.డి.సి. ఇంజనిర్లతో సమీక్ష నిర్వహించారు.వచ్చిన నిధులను ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపల ఖర్చు చేయాలని సూచించారు. పనులు త్వరగా పూర్తి చేయడమే కాకుండా చేసిన పనులకు యం.బి.లు పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు.ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపు కనీసం 15-16 కోట్ల పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశించారు.



అనంతరం పి.యం.శ్రీ నిధులతో జిల్లాలోని కే.జి.బి.వి, సంక్షేమ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనుల పై సమీక్ష నిర్వహించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను



ఆదేశించారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. ఆర్డీఓ ఉమాదేవి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, విద్యా శాఖ అధికారి సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ హిందూ శక్తి సేన మండల అధ్యక్షులుగా చెవుల నరేష్



కల్లూరు మార్చి11( నిజం న్యూస్): అంతర్జాతీయ హిందూ శక్తి సేన జాతీయ ఉపాధ్యక్షులు, దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి మద్దిశెట్టి సామేలు మంగళవారం మండల అధ్యక్షులుగా చెవుల నరేష్ ని నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మోరక్షతి, రక్షితం. భారతదేశాన్ని అఖండ హిందూ రాష్ట్రాలుగా తీర్చిదిద్దేందుకు, దేవాలయల అభివృద్ధికి,ఆశ్రమలను అభివృద్ధి చేసేందుకు, హిందూ సమాజం కొరకు పనిచేస్తూ సేవలు అందిస్తున్న వారికి అండగా ఉంటూ సరికొత్త భవిష్యత్ నెలకొలపాలని సూచించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన చెవుల నరేష్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఇంతటి భాధ్యతను అప్పగించినందుకు అంతర్జాతీయ హిందూ శక్తి సేన అధ్యక్షులు పండిత్ మనోజ్ కుమార్ శుక్ల కి, ఉపాధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అమోఘమైన బాధ్యతలను అప్పగించినందుకు, హిందూ దేవాలయాల పరిరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా హిందూ సమాజానికి సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటానని శక్తి వంచన లేకుండా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలని బోనకల్ మండల కేంద్రంలో నిరసన దీక్షలు



బోనకల్ మార్చి 11.నిజం చెపుతం: మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం చేశాకే తెలంగాణలో వివిధ ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని అప్పటివరకు వివిధ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు తదితర ఉద్యోగాల పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలను కొనసాగించడం జరిగింది.ఈ దీక్షలకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రావు మాదిగ చేతుల మీదగా కండువా కప్పి దీక్షలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ పరీక్ష ఫలితాలు, నియామకాలు చేపడుతూ మాదిగలకు , మెజార్టీ ఎస్సి కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికే డీఎస్సీ ద్వారా టీచర్ల నియామక ప్రక్రియతో నష్టం చేస్తే నేడు మరల హుటాహుటిన వివిధ ఉద్యోగాల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ, ఉప కులాల అలాగే మెజార్టీ ఎస్సీ కులాల ఉద్యోగార్థులకు ద్రోహం చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి తమ మోసపూరిత విధానాలను మానుకొని వర్గీకరణ చట్టం చేసి దాని ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పి మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ,జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎం ఎస్ పి మాజీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రావు మాదిగ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు మర్రికంటి గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, మాగి ముఖేష్ మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు బలుగూరి వెంకటేశ్వర్లు మాదిగ, సీనియర్ నాయకులు మరియు మాజీ మండల అధ్యక్షులు మంద ఏసు మాదిగ,ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షులు మర్రి కరణం మాదిగ, మండల కార్యదర్శి నవీన్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు తాలూరి ప్రకాశం మాదిగ, చిలక చినబాబు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టునీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఇచ్చిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలి

**- జిల్లాకి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలం మార్చి 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మచ్చ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడం నికి తాము వ్యతిరేకం కాదు అని అన్నారు . కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళు ళ తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదు అని హెచ్చరించారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు, ములకలపల్లి మండలం పూసుగూడెం లిఫ్ట్ ద్వారా ఆ మండలంలో ఉన్న చెరువులు వాగులు, చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి, జూలూరుపాడు దమ్మపేట, అశ్వరావుపేట మండలాలలో అన్ని చెరువులు మరియు బూర్గంపాడు మండలం దోమల వాగు వంటి చెరువులు నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు.

# పందుల దోపిడి కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 11 (నిజం చెపుతాం)దోపిడీ కేసులో నలుగురి నిందితుల రిమాండ్.ఒక బొలేరో వాహనం, 90. వేలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఉన్న పందుల షెడ్డుపై ఆకస్మికంగా దాడి చేసి పందుల దొంగతనానికి పాల్పడిన నిందితులను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకోని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐ.పీ.ఎస్ తెలిపారు.పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో నీటి వసతి ఉన్నందున చెన్నయ్య అనే వ్యక్తి సెడ్డు వేసుకొని 73 పందులను పెంచుకుంటున్నాడు. అ క్రమంలో తేదీ. 16.02.2025 రోజున ఆత్మకూరు లోని చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి కింద ఉన్న పందులను నేరస్తులు బింగిదొడ్డి అంజి(ఎ 4), మాదిరే మహేష్ (ఎ 8) నందవరం బాలరాజు(ఎ 9) లు ముగ్గురు వచ్చి రెక్కి నిర్వహించారు. అక్కడ పందులు ఉన్నట్లు ఎరుకలి భీమన్న, కందేనతి సుంకన్నలకు సమాచారాన్ని చెరవేశారు. తేది. 17.02.2025 రోజున నేరస్తులు అందరు కలిసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. ఎరుకలి సిద్దప్ప (ఎ 1) తన బొలెరో వాహనం తీసుకొని సింధానూర్ లో బయలుదేరి మార్గమధ్యలో ఎరుకలి అంజి (ఎ 2) ఎరుకలి నాగరాజు ఎ 3ను ఎక్కించుకొని ఎమ్మిగనూర్ కు వచ్చి అక్కడ ఎరుకలి భీమన్న, గుల్లి నాగరాజు, కందేనతి సుంకన్న, మదిరె మహేష్, హెూలిగుంది అంజి లు తేది 17.02.2025 రోజున అందరు కలిసి ఆ రోజు రాత్రి అందజ 01:10 గంటల సమయంలో ఆత్మకూరు లోని పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలెరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విని పందుల వద్ద కాపలాగా ఉన్న ఇద్దరు వ్యక్తులు నిద్రలోనుండి లేచి ఎవర్రా మీరు మా పందుల వద్ద ఏం చేస్తున్నారు. అని అరుస్తూ పందుల దగ్గరకు వస్తుండగా అప్పటికే బొలెరో బండిలో ఉన్న నేరస్తులు భీమ హెూలిగొంది అంజి మరియు, సుంకన్న మదిరె మహేష్ , సిరిగెరి నాగరాజు పందుల వద్దకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల పైకి బొలెరో బండిలో వాళ్ళ వెంట తెచుకున్న గాజు సీసాలతో, రాళ్ళతో ఇద్దరి పైకి విసరగా ఇద్దరు వ్యక్తులకు కుడా బలమైన గాయాలు అయినాయి. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ లను గుంజుకొని తీసుకొని పోతూ ఫోన్ లను మార్గమధ్యలో జూరాల డ్యాం లో పడేసి పందులను తీసుకొని సిద్ధప్ప అందరిని ఎమ్మిగనూర్ నందు వదిలిపెట్టి సిద్ధప్ప (ఎ 1) బెంగుళూరు వెళ్లి 90,000/- రూపాయలకు పందులను అమ్ముకున్నాడుఇట్టి నేరస్తులు ఇంతకుముందు వనపర్తి జిల్లా ఏదుట్ల గ్రామం గోపాల్ పేట మండలం, దొడగుంటపల్లి గ్రామం పెద్దమందడి మండలంలో, గద్వాల జిల్లాలో అలంపూర్, శాంతినగర్, ఐజా, కర్నూల్ జిల్లలో మంత్రాలయం, ఎమ్మిగనూర్, నందవరం మాధవరం, కర్ణాటకలో బళ్ళారి, రాయచూర్, మస్కి, హుబ్లి, సిందనూర్ ఏరియాలలో పందుల దొంగతనం చేసినారు.నేరస్తులను పట్టుకున్న విధానం గౌరవ ఎస్పీ వనపర్తి , డీఎస్పీ వనపర్తి పర్యవేక్షణలో ఆత్మకూరు సీఐ,శివకుమార్, అత్మకూరు ఎస్సై,నరేందర్, అమరచింత ఎస్సై,సురేష్, గారి అధ్వర్యంలో వారి సిబ్బంది భీమయ్య, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, క్రాంతి, మరియు టెక్నికల్ టీం గోవిందు, మురళి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తేది. 11.03.2025 నాడు ఉదయం అందా 10:00 గంటల సమయలంలో మళ్ళీ సిద్దప్ప (ఎ 1) యొక్క బొలెరో తీసుకొని హెూలిగుంది అంజి, సిరిగెరి నాగరాజు మరియు బింగిదొడ్డి అంజి అందరు కలుసుకొని దొంగతనం చేయడం కోసం అని అమరచింత వైపు వస్తుండగా మస్తీపూర్ దాటిన తరువాత చౌరస్తాలో పోలీస్ వారు వాహనాల తనిఖీ చేస్తుండగా వారిని గమనించి నేరస్తులు బొలెరో తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు వారిని కొద్దిదూరం వెంబడించి పట్టుకొని ఇక్కడకు ఆత్మకూర్ సిఐ సార్ ఆఫీస్ దగ్గరకు పట్టుకొని వచ్చినారు. తరువాత పోలీస్ వారు అట్టి నేరస్తులను అందరిని వారి స్వాదీనంలోకి తీసుకొని విచారించగా నేరంను ఒప్పుకున్నారు.

# కచ్చా లే అవుట్ ప్లాట్ లను ఎవరు కొనుగోలు చేయవద్దు





**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 11 (నిజం చెపుతాం)మార్చి 31 చివరి నాటికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస్ చేయించుకొండి.ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31 తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.కచ్చా లే అవుట్లు, ఎల్.ఆర్.ఎస్. చేసుకొలేని ప్లాట్ల పై చర్యలు తీసుకోండి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 29 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారి నుండి డబ్బులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఎల్.ఆర్.ఎస్ లే అవుట్ లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పై మంగళవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ టౌన్ ప్లానర్ లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ ఎల్.ఆర్. ఎస్ పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో క్రమబద్ధీకరణ జరగటం లేదని ప్రశ్నించారు.లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు,రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ చేయించి డబ్బులు కట్టించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.ఎల్.ఆర్.ఎస్ చేయించుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని అదేవిధంగా లే అవుట్లు, ప్లాట్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికిని చివరి నిమిషంలో సర్వర్ పనిచేయకుంటే లబ్ధిదారులు నష్టపోతారని అందువల్ల వెంటనే డబ్బులు కట్టి క్రనబద్ధికరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎట్టి పరిస్థితిలోనూ ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాట్లను ప్రజలు లోగోలు చేయవద్దని జిల్లా ప్రజలను సూచించారు.ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు.ఎల్.ఆర్.ఎస్.కు డబ్బులు కట్టిన ప్లాటు యజమానులకు కలక్టర్ క్రమబద్ధీకరణ ఉత్తర్వు కాపీలను అందజేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ లేఔట్ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 11 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద నాట్కో ఫార్మా ట్రస్ట్ వారి సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ రాజేశం, నాట్కో ఫార్మా ట్రస్ట్ సి ఎస్ ఆర్ హెడ్ మదన్, టీబీ కన్సల్టెంట్ గణ జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జిల్లాలో టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్రే మిషన్ ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 90 రోజుల నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, ఈ స్క్రీనింగ్ లో 721 మందికి టీబీ గుర్తించినట్లు చెప్పారు. ఈ స్క్రీనింగ్ ప్రక్రియ నిర్వహణలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకంగా నిలుస్తుందని చెప్పారు.క్షయ రోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోగము వచ్చినవారు ఆందోళన పడవలసిన పనిలేదని, ఆరు నెలలు క్రమం తప్పకుండా సరైన పోషకాహారము, వైద్యులు సూచించిన మందులు తీసుకున్నట్లయితే నయమవుతుందని చెప్పారు. పొగ త్రాగడం మద్యం సేవించడం వంటివి మానుకోవాలని సూచించారు. తగు జాగ్రత్తలు అన్నీ క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు పాటిస్తే తప్పనిసరిగా ఈ జబ్బు నయమవుతుందని చెప్పారు. ఈ జబ్బు సోకినవారు జాగ్రత్తలు తీసుకోకుండా ఉంటే ఇంట్లో వారికి కూడా సోకే ప్రమాదం ఉంటుందని కాబట్టి జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.మన జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు రోగులందరికీ ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన నాట్కో ట్రస్టు వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఒక్కో కిట్టు పై రూ. 600 వెచ్చించి అందజేస్తున్నారని చెప్పారు. జెడి రాజేశం మాట్లాడుతూ నాట్కో వారి సహకారంతో ప్రతి నెల రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేయడం జరుగుతుందని, జాగ్రత్తలు పాటించి రోగులు నయం చేసుకునే దిశగా ముందుకెళ్లాలని చెప్పారు.నాట్కో సి ఎస్ ఆర్ హెడ్ మదన్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే, నాణ్యమైన సమాజం ఏర్పాటవుతుందని ఉద్దేశంతో మా వంతు బాధ్యతగా 6 నెలల పాటు వనపర్తి జిల్లాలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేసి జిల్లాను టీబీ రహితంగా మార్చేందుకు ముందడుగు వేసినట్లు చెప్పారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన రోగులందరికీ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర వైద్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు, ఆశా వర్కర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసిన తోడిమెళ్ళ ప్రసాద్ రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన మణుగూరు మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన తోడిమెళ్ళ ప్రసాద్ రావు, మున్సిపల్ సిబ్బంది



# సీతారామ ప్రాజెక్టునీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఇచ్చిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలి

**- జిల్లాకి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాచలం మార్చి 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మచ్చ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడం నికి తాము వ్యతిరేకం కాదు అని అన్నారు . కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్ళు తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదు అని హెచ్చరించారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు, ములకలపల్లి మండలం పూసుగూడెం లిఫ్ట్ ద్వారా ఆ మండలంలో ఉన్న చెరువులు వాగులు, చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి, జూలూరుపాడు దమ్మపేట, అశ్వరావుపేట మండలాలలో అన్ని చెరువులు మరియు బూర్గంపాడు మండలం దోమల వాగు వంటి చెరువులు నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వాస్తవంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర సాగిందని తద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు సమానంగా ఇవ్వాలనే సదు ఉద్దేశంతో ఆనాడు యాత్ర సాగిందని అన్నారు. ఆనాడు ఉన్నటువంటి డిజైన్లను అన్నిటిని మార్చి కొన్ని ప్రాంతాలకు అన్యాయం చేసి కొన్ని ప్రాంతాలకు మేలు చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. టేకులపల్లి మండలం, ఇల్లందు మండలం లోని రోల్లపాడు, బయ్యారం పెద్ద చెరువు ఇట్లాంటి వాటికి నీళ్లు తీసుకువెళ్లేటటువంటి ప్రతిపాదనలు ఆనాడు ఉన్నాయని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. ఇప్పటికైనా మంత్రులు ప్రభుత్వం ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టవద్దని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులందరికీ మేలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు వారి యొక్క అనుభవ నైపుణ్యాన్ని ఉపయోగించి ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకు వెళుతున్నారని, మరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అయితే ఖమ్మం జిల్లా వాళ్లను సంతృప్తి పరచాలని తుమ్మల ఆరాటం ప్రజలకు వివరించాలని కోరారు. చిత్తశుద్ధితోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి తర్వాతనే ఖమ్మం జిల్లా వాసులకు నీళ్లు ఇవ్వాలని ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు.ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టే ఎత్తుగడలు మానియాలని ప్రజలకు వాస్తవ విషయాలు వివరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు కుంటలు నింపిన తర్వాతనే నీళ్లు తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇవ్వాలని లేని పక్షంలో రైతాంగాన్ని ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమానికి సిద్ధం అవుతుందని ఆయన హెచ్చరించారుఈ నీళ్ల వివాదం విషయంలో రైతులు సరైన రీతిలో ఆలోచించి వాస్తవ విషయాలు అర్థం చేసుకొని ప్రభుత్వం అధికారులు మంత్రులు చేస్తున్నటువంటి ప్రయత్నాలను సక్రమంగా ఉన్నాయా లేదని తెలుసుకోవాలని కోరారు . నీళ్లు మొత్తం వెళ్లి నా తర్వాత జిల్లాకు అన్యాయం జరిగిన తర్వాత బాధపడితే ఉపయోగం లేదని వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి తమ జిల్లాలోని రైతాంగానికి మేలు చేసే విధంగా రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని అందుకు సిపిఎం పార్టీ సంపూర్ణమైన మద్దతును సంఘీభావాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా తెలియజేస్తుందని ఆ రకమైన పోరాటాలకు రైతాంగం సిద్ధం కావాలని కోరారుభద్రాచలం పట్టణానికి ప్రభుత్వం తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్క అనేక హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు జరపలేదని విమర్శించారు కరకట్ట విషయంలో తీవ్ర అన్యాయం చేశారని అన్నారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు భద్రాచలం పట్టణంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,పి సంతోష్ కుమార్,డి లక్ష్మీ, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ లీలావతి, జీవనజ్యోతి, కే రమేష్, అజయ్ కుమార్, భూపేంద్రా, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై తాతా మధు చేసిన అహంకార పూర్తిలివ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**- టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా**

**- ఊడిగం చేయాలనుకుంటే ధోరగడీలలో చేసుకోవాలి తప్ప ప్రజాస్వామ్యంలో కుదరదంటూ హెచ్చరిక**

**కాంగ్రెస్ పార్టీ జోలికివస్తే చర్యకు ప్రతిచర్య ఉంటుందంటూ వ్యాఖ్య**




భద్రాచలం మార్చి 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణరాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్కని అసభ్యపదజాలం వాడుతూ సిగ్గు లజ్జ ఉందా అనేలా అహంపూరిత వ్యాఖ్యలు చేసిన %దీ=ా% బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ కారు పార్టీనేననిభూకుంభకోణాలుపథకాల పేరిట వందలకోట్ల దోపిడీవ్యవసాయక్షేత్రాలు,ఫార్మహౌజ్ నిర్మాణాలువిదేశాల్లో విల్లాలు-ఖరీదైన బంగ్లాలులిక్కర్ వ్యాపారాలుకార్ రేస్లు గొర్రెలు కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమీషన్లుతీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరలరాజ్యంపై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలిగాని, రూపాయి రూపాయి పోగేసి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అందిస్తున్న ప్రజాప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేసిన చరిత్ర మీదని, ఆఖరికి మీ పాలనలో గ్రామ సర్పంచులే ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవలేదని, మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తమరికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్కఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్చుకోలేకనే అవాకులుచెవాకులు పేలుతున్నావని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం మరియు కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని రెట్టింపు సత్కారాలు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

# వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇందిరమ్మ ఇళ్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





మార్చి 11 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా : రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా,రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు,నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,సీపీ సునీల్ దత్,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి సూతగాని జైపాల్,గుమ్మా రోశయ్య, సీతారాములు,నర్సిరెడ్డి,గోసు మధు,వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగం అనిరుధ్ యాదవ్ గారి జన్మదిన వేడుకలు




శేరిలింగంపల్లి, మార్చ్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్ ప్రథమ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, యువనాయకులు, స్నేహితులు వారి నివాసంలో కలిసి పూలబోకేలు ఇచ్చి, శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ..తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపినప్రతిఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

## ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 11000 వేల ఉచిత భగవద్గీత పంపిణీ.



శేరిలింగంపల్లి, మార్చ్ 11 నిజం చెపుతాం : -అభ్యుదయ నగర్ లోని హనుమాన్ మందిర్ లో అత్తాపూర్ ఇస్కాన్ ప్రభు శివ సహకారంతో భగవద్గీత పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువతతో పాటు చిన్న పిల్లలు పాల్గొన్నారు, భగవద్గీత గొప్పతనం వివరించి ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని ఈ భూమి మీద ప్రతి ప్రశ్నకు సమాధానం భగవద్గీతలో దొరుకుతుందని ప్రభు శివ గారు సూచించారు ఇటువంటి కార్యక్రమాలు వివిధ ప్రదేశాల్లో నిర్వహిస్తామని ట్రూ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు శ్రీశైలం యాదవ్ తెలుపుతూ అత్తాపూర్ ఇస్కాన్ మందిరం శివ మారమోని మరియు బైకానీ శ్రీశైలం యాదవ్ చేతుల మీదుగా ఈ భగవద్గీత పవిత్ర గ్రంధాలు పంచడం జరిగింది.

# పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాల్సిందే..


**- మెరుగైన నష్ట పరిహారం,కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని గిరిజన రైతుల షరతు.**

**- భూసేకరణ చట్టం- 2013 లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఎక్కడ లేదు అని చెప్తున్న ప్రభుత్వ అధికారులు.**

**- మేము భూములు ఇవ్వము అని తేల్చి చెప్పిన తిర్లాపురం గ్రామ రైతులు**

**- భూసేకరణను తిరస్కరించిన తిర్లాపురం పెసా గ్రామసభ: ఆదివాసి సింగరేణి ల్యాండ్ లుజర్స్ అసోషియషన్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం 813 ఎకరాల భూమిని సేకరించే ప్రక్రియలో భాగంగా తిర్లాపురం గ్రామపంచాయతీ రైతు వేదిక వద్ద పెసా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి భూసేకరణ అధికారి/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ ఎకరానికి 13.06 లక్షల రూపాయలు మరియు ఆర్ ఎన్ ఆర్ ప్యాకేజి 5 లక్షల రుపాయలు ఇస్తామని తెలిపినారని,అందుకు తిర్లాపురం రైతులు వారి యొక్క భూములు మొత్తం కోల్పోవుతున్నామని,కాబట్టి కుటుంబంలో ఒకరికి సింగరేణిలో పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని,నష్ట పరిహారం చెల్లించే విషయంలో ఇదే ప్రాజెక్ట్ లో భూములు కోల్పోవుతున్న మణుగూరు రెవిన్యూ గ్రామంలో ఇస్తున్నట్టు తిర్లాపురం వారికి అదే విధంగా నష్ట పరిహారం చెల్లించాలని భూనిర్వాసితుల డిమాండ్ చేసారు.అందుకు భూసేకరణ అధికారి 2013 భూసేకరణ చట్టంలో ఎక్కడ పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని లేదని అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని తెలినారు.అందుకు రైతులు బి టి పి ఎస్ లో 2013 చట్ట ప్రకారం పర్మినేంట్ ఉద్యోగాలు ఇచ్చినప్పుడు అదే చట్టం సింగరేణికి ఎందుకు వర్తించదు అని గిరిజన రైతులు నిలదీశారు.దీనికి సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వ అధికారులు గ్రామసభలో ప్రశ్నించేవారిని, మాట్లాడొద్దు అంటూ వారిని భయపెట్టి, పెస గ్రామసభ నిబంధనలకు విరుద్దంగా గ్రామసభ అనుమతి పొందాలని ప్రయత్నించారని,కాని వారి ఆలోచనలు భూ నిర్వాసితులు పసిగట్టి, పర్మినెంట్ ఉద్యోగాలు కావాల్సిందేనని పిసా గ్రామసభ ఆమోదం తెలపకుండా భూసేకరణను తిరస్కరించారని, ఇప్పటికైనా భూనిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించేలా చర్యలను తీసుకోవాలని లేని యెడల ఇక పైన కుడా భూములు ఇవ్వబోమని ఆదివాసీ నాయకులు కోడి నాగరాజు, సోడే రవికుమార్, కుంజా ఆనంద్, మడి నరసింహ రావు, కుంజ వెంకటేశ్వర్లు, గనిబోయిన స్వప్న మరియు తిర్లాపురం ఆదివాసి రైతులు తెలియజేసారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..



మాడ్గుల మార్చి 11 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం కోలుకులపల్లి గ్రామానికి చెందిన పిట్టల బక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తాజా మాజీ కొలుకులపల్లి ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి బక్కమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణ ఆర్థిక సహాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు అంత్యక్రియల నిమిత్తం వ్యక్తిగతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల యాదయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, అల్వాల మల్లయ్య,గోధుల మల్లారెడ్డి,రెరెడ్డె మోని శ్రీను, దుర్గాప్రసాద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్

### - మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ తెలంగాణ

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూహఫీజ్ పెట్ మార్చ్ 11 మంగళవారం( నిజం చెబుతాం న్యూస్ )శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ తెలంగాణ మొహమ్మద్ బషీరుద్దీన్ విలేకరుల సమావేశం నిర్వహించారు మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ముందుగా కాంగ్రెస్ పెద్దలు అయినటువంటి శ్రీ గౌరవ మల్లికార్జున కరిగే, శ్రీ గౌరవ రాహుల్ గాంధీ, శ్రీ గౌరవ కేసి వేణుగోపాల్ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గౌరవ ఏనుముల రేవంత్ రెడ్డి వారికి హృదయపూర్వక నమస్కారములు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ నాయకత్వానికి మరియు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయవంతమైన పాలనకు మేము హృదయపూర్వక అభినందన తెలియజేస్తున్నాను మీరు అందిస్తున్న ప్రజా పాలన ప్రజల్లో గొప్ప ఆశలు నింపింది అయితే కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు సేవలందిస్తున్న శ్రీ గౌరవ మహమ్మద్ అలీ షబ్బీర్ నీ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ మరచిపోవడం చాలా బాధాకరమైన విషయం, షబ్బీర్ అలీ గారికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించకపోవడంతో ఎంతోమంది మాలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు నిరాశ కలిగించింది, ఆయన పార్టీకి చేసిన విశేష సేవలు మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింల సమాజానికి అందించిన సహాయ సేవలు పరిగణలోకి తీసుకున్నప్పుడు ఆయన ఈ పదవికి అర్హులైన వ్యక్తిగా నిలుస్తారు కాంగ్రెస్ పార్టీ 16 నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది అయితే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల పూర్తి మద్దతు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ముస్లిం మైనార్టీ నేతకు మంత్రి పదవి ఇవ్వలేదు రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ, కార్పొరేషన్,మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా ముస్లిం మైనార్టీల మద్దతును కాపాడుకోవడం ఎంతో అవసరం ముస్లిం సమాజానికి తగిన ప్రతినిత్యం దక్కకపోవడం, ముఖ్యంగా అఖిలక మంత్రి పదవి లేకపోవడం అనేక మంది కాంగ్రెస్ నాయకులలో కార్యకర్తలలో అసంతృప్తిని కలిగిస్తుంది అని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం నేతకు హెూం మంత్రిత్వ శాఖను కేటాయించిన నేపథ్యంలో ఇప్పుడు వారితో మార్పిడి జరిగిందనే భావన పెరుగుతుంది, శ్రీ షబ్బీర్ అలీ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవడం అలానే ముస్లిం నాయకత్వానికి గౌరవప్రదమైన స్థానం కల్పించకపోవడం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రతికూల ప్రభావాన్ని చూపించే ప్రమాదం ఉంది అందుచేత మైనార్టీల సమస్యలను పరిష్కరించడం కోసం షబ్బీర్ అలీ వంటి సీనియర్ నాయకుడిని ఎమ్మెల్సీగా నియమించి కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించాలని మా అందరి విన్నపం, షబ్బీర్ అలీ కి దశాబ్దాల అనుభవం పరిపాలన నైపుణ్యం, పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో మరియు ముస్లిం సమాజంలో బలమైన అనుబంధం ఉంది, అంతేకాక ఆయన పార్టీలో ముస్లిం మైనార్టీల ముఖచిత్రం అతనికి బాధ్యతలు అప్పగిస్తే మైనార్టీల సమస్యలు సులభంగా పరిష్కరించబడటమే కాకుండా ప్రభుత్వం మరింత సమర్ధంగా పనిచేయగలదు, గత పది



సంవత్సరాలలో మేము ఎన్నో కష్టాలు బాధలు అనుభవించాము ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలో ఉంది అనే భరోసా ఉంది, కావున తెలంగాణలో ఉన్న 16% ముస్లిం మైనార్టీల్లో పార్టీ పట్ల విశ్వాసం పెరిగి భవిష్యత్తు ఎన్నికల్లో మరింత బలమైన మద్దతు లభిస్తుంది అందుచేత మీ ఆధ్వర్యంలో ఈ విషయాన్ని పునర్ పరిశీలించి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని మరింత బలపరిచేలా నిర్ణయం తీసుకోవాలని మేము మీతో వేడుకుంటున్నాము, ఇట్లు ఎప్పటికీ మన కాంగ్రెస్ కార్యకర్తలం ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్ తెలంగాణ మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, సయ్యద్ నవాజ్ అలీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, షేక్ చాంద్ పాషా కాంగ్రెస్ నాయకులు, మహమ్మద్ మసూద్ ఖాద్రి, మహమ్మద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో లా విద్యార్థి మృతి..!

### - ఇంటర్నేషనల్ సింబయాసిస్ యూనివర్సిటీలో ఘటన..!



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 11 రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని మొదల్లగూడ శివారులో ఉన్న ఇంటర్నేషనల్ సింబయాసిస్ యూనివర్సిటీలో రాత్రి ఢిల్లీకి చెందిన బాస్ ల మూడవ సంవత్సరం చదువుతున్నాడు రాత్రి వాష్ రూమ్ కి వెళ్ళిన సెమిక్ బాస్ అందులోనే పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు 174 సెక్షన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారణ జరిపి పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేస్తామని నందిగామ సిఐ ప్రసాద్ కుమార్ తెలిపారు...

# నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమం.



నేరేడుచర్ల మార్చి, 11 (నిజంచెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల మున్సిపాలిటీ ఆఫీస్ లో ఈ రోజు క్యాంప్ ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్య క్రమం లో ప్రాథమిక వైద్యాధికారి %శ్రీ% నాగిని క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారువారి కుటుంబ సభ్యులకు, దగ్గు, కళ్లె లో రక్తం పడటం, రాత్రి పూట జ్వరం తో కూడిన చెమటలు పట్టడం, ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం .వంటి లక్షణాలు వున్నప్రతి ఒక్కరూ క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. తెమడ పరీక్షలు, డిజిటల్ చెస్ట్ ఎక్స్- రే లు, రక్తపోటు,మధుమేహం పరీక్షలు చేసుకోవాలని అందరు అవగాహన కలిగి వుండాలని టీబీ . రహిత భారత్ ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు. లక్షణాలతో వున్న వారు పరీక్షలు 30 మంది స్ఫుట%శీ% పరీక్షలు120 మందికి డిజిటల్ ఎక్రేస్రుల్లు,మధుమేహం,రక్తపోటు తదితర పరీక్షలు చేయించుకున్నారు.

# త్రిశక్తి వనిత గ్రూప్ సేవలు ...మరువలేనివి...

### - త్రిశక్తి మహిళా సేవలు... పేదలకు కొండంత అండ

### - త్రిశక్తి వనిత గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి

తుంగతుర్తి మార్చి 11 నిజం చెపుతాసూర్యాపేట త్రిశక్తి వనిత గ్రూప్ ఆధ్వర్యంలో అన్ని అన్ని రంగాల్లో పనిచేసిన వారిని గుర్తించి మరొక ప్రక్క ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడానికి కావలసిన పరికరాలను దాతల సహకారంతో ఉచితంగా అందిస్తూ ముందుకు సాగుతున్నదని త్రిశక్తి వనిత గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణ మూర్తులు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు సూర్యాపేట కేంద్రంలో నిర్వహించారు. అభివృద్ధి పథంలో ఉన్న మహిళలకు ఘనంగా సన్మానాలు, వ్యవసాయ మహిళా రైతులకు,, పారిశుద్ధ కార్మికులకు, టీచర్స్ కు, కర్నల్ సంతోష్ బాబు తల్లిగారైన బిక్కుమల్ల మంజుల ఎన్ ఎస్ సి క్యాటరింగ్ వారికి,, ఇలా విభిన్నమైన రంగాలలో అభివృద్ధి చెందిన మహిళలకు కోలాటాలతో వారిని స్టేజి మీదికి తీసుకెళ్లి ఘనంగా సన్మానించడం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చుట్టుపక్కల గ్రామాల నుంచి విజయవాడ, కోదాడ, మట్టపల్లి, నల్గొండ, తుంగతుర్తి, మద్దిరాల, నుండి కూడా మహిళలు అధిక పాల్గొనడం జరిగింది. మొత్తం మహిళా దినోత్సవం రోజున 686 మంది కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను మహిళలందరూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలకు వంట పాత్రలు దాతల సహకారంతో అందించారు. మహిళలకు వివిధ రకాల గేమ్స్ ,,ఆటలు,, పాటలు,, సరదాగా కోలాటాలు,, నిర్వహించాము ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ,, వెంకటరమణ ఫర్నిచర్స్,, రేవంత్ ఇండస్ట్రీస్,, వరుణ్ ఫర్నిచర్స్,, కీర్తి జూయలర్స్,, సాయిదత్త సారీస్, నల్లపాటి శ్రీధర్ అండ్ శ్రీకాంత్ ఐరన్ మర్చంట,, ఇమ్మడి సిల్వర్ జువెలర్స్ హైదరాబాద్ వారు,, సహకరించిన దాతలు అందరికీ కూడా పేరుపేరున త్రిశక్తి వనిత గ్రూప్ సభ్యులందరి తరపున పేరుపేరునా కృతజ్ఞతలు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనా సూర్యాపేట జిల్లాలో త్రిశక్తి వనిత గ్రూప్ సభ్యులు ఐకమత్యంతో పని చేస్తూ ఒక ప్రక్క ఆర్యవైశ్య కుటుంబాల్లోనూ, మరొక ప్రక్క మహిళలకు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో దాతల సహాయంతో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని, వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకొని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

# జగిని సురేష్ బాబు లక్ష్మీ దంపతుల వివాహ వార్షికోత్సవ కార్యక్రమ ప్రజలకు అల్పార కార్యక్రమం నిర్వహించిన దంపతులు

నేరేడుచర్ల మార్చి, 11 నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన జగిని సురేష్ సౌజన్యంతో ఈరోజు జెగిని సురేష్ లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అల్పార కార్యక్రమాన్ని సుమారుగా 250 మందికి అందజేశారు ఈ కార్యక్రమం గురించి క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగిని సురేష్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అల్పారా కార్యక్రమాన్ని సురేష్ అందించినందుకు క్లబ్ తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో పేద ప్రజలకు అల్పారా కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జగిని సురేష్ మాట్లాడుతూ మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా అల్పార కార్యక్రమం నిర్వహించినందుకు క్లబ్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎస్కే యూసుఫ్ డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గుండా సత్యనారాయణ రాచకొండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు బోనగిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి విశ్వనాథ్, శ్రీను,వెంకటరెడ్డి,బసవ కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు రౌత్ సత్యనారాయణ,రిటైర్డ్ టీచర్,పోతుగంటి సత్యనారాయణ,బాల వెంకటేశ్వర్లు,జగనీ టెక్స్టైల్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు, మిత్రులు అల్పాహారాన్ని స్వీకరించిన వారు జగిని సురేష్ లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు



# మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ మార్చి 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కాస్తల శ్రవణ్ కుమార్, నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి దిగ్భ్రాంతి కి గురయ్యారు మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ చేరుకొని మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్ పార్థివ దేహం పై మూడు రంగుల జెండా ఉంచి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలం ఉన్న రోజుల్లో ఆయన ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశారని మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి మనకు దూరం అవటం చాలా బాధాకరమని అన్నారు. మరియు కస్తాల శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా శ్రవణ్ కుమార్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు గల్లా వెంకటి కోడి ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయి లో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి

### - రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్

గరిడేపల్లి మార్చి 11( నిజం చెపుతాం )కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రుణమాఫీ నేటికీ పూర్తి స్థాయిలో చేయకుండా, వేదికలపై రుణమాఫీ పూర్తి చేసామని చెప్పుకోవడం మంచిది కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఆయన అన్నారు. మంగళవారం రోజు ఆయన గరిడేపల్లి మండల కేంద్రం లో యడ్ల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు సంఘం మండల మహాసభ కు ముఖ్య అధితి గా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో రుణమాఫీ కాక లక్షల మంది రైతులు, రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ, చెప్పులు అరిగేలా తిరుగుతూ ఉంటే, తాము ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలనే సోయి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికీ కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులందరిని బ్యాంకులలో రుణాలు తీసుకోండి, మేము అధికారం లోకి రాగానే రెండు లక్షల ఋణం వరకు మాఫీ చేస్తామని నమ్మబలికి, నేడు అధికారం లోకి వచ్చి రెండో సంవత్సరం అవుచున్నా ఒకరి ఋణం మాఫీ అయితే ఒకరిది కాలేదని, అయినా కూడా కొంతమంది మంత్రులు రుణమాఫీ పూర్తి అయిందని ప్రకటనలు చేయటం సిగ్గు చేటని ఆయన అన్నారు. రెండు లక్షలు పైబడి ఋణం తీసుకున్న రైతులు వారు పై పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామన్న ముఖ్యమంత్రి



మాటలు నేటికీ రాష్ట్రంలో ఏ బ్యాంకులో అమలు కాలేదని, రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన అన్నారు. అనంతరం మండల రైతు సంఘం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సభ లో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉద్దోజు సూర్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు, రైతు సంఘం నాయకులు, పోకల ఆంజనేయులు, షైక్ నబి, ఏఐవై ఎఫ్ నాయకులు మెండే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ కార్యకర్తల ఎన్నిక



హుజూర్ నగర్ మార్చి 11 నిజం చెపుతాం న్యూస్ గోపాలపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు చక్రాల వీరారెడ్డిని హుజూర్ నగర్ పట్టణంలో కలిసి గ్రామ కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారి గురించి తెలియజేయడం జరిగింది. చర్చ అనంతరం అలాగే మండల పార్టీ అధ్యక్షులు కి నివేదిక ఇవ్వడం జరిగింది గ్రామంలో మండల నాయకత్వం ఆదేశాలతో మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కమిటీ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు తెలియజేసి కమిటీని ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ కమిటీ యొక్క ఏ జెండా 1. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. 2. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి.3 గ్రామ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.. 4 స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలి5కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వ దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చెయ్యాలి ఈ కమిటీలో ఎంపిక అయిన సభ్యులు మండల కమిటీకి ధన్యావాదాలు తెలిపారు

# విద్యార్థినీ మృతి పై హాస్టల్ వార్డెన్ ప్రధాన ఉపాధ్యాయుడిని సస్పెండ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 11 నిజం చెప్పుతాంఅదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలం కేంద్రంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిన్న విద్యార్థినీ ఆకస్మాత్తు మృతి పై ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ వార్డెన్ ప్రధాన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి వారి నిర్లక్ష్యం వలనే సంఘటన జరిగిందని,ప్రభుత్వ హాస్టల్ లలో నిరుపేద విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదనిలిఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుసిడాం జంగుదేవ్ పటేల్ వాపోయారు, ఇచ్చోడ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లాలిత్య మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆరోగ్యాసమస్యలు లేని విద్యార్థినికీ రాత్రికీ రాత్రి శ్వాసకొస సమస్య ఎలా వచ్చింది అని.టీ ఎస్ ఎస్ ఓ. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత అన్నారు,. ప్రభుత్వ ఆశ్రమ హాస్టల్ లు విద్యార్థుల మరణాలకు కేంద్రంగా మారాయి, ప్రభుత్వం ఆదివాసీ,గిరిజన విద్యార్థుల ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదని అన్నారు, ఒక వైపు ఫుడ్ పాయిజన్ తో ఆసిఫాబాద్ జిల్లా వంకిడి ఆశ్రమ పాఠశాలలో శైలజ, ఉట్నూర్ డివిజన్ ఇంద్రవెల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మాడవి గంగోత్రి (15) వాంతులు విరేచనాలతో మృతి చెందారని, వసతి గృహాలలో కనీస సౌకర్యాలు లేక పిట్టల్లగా ప్రాణాలు రాలుతున్నాయని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం,త్రాగునీరు, వైద్యం అందించడంలో పాలకులు విఫలామయ్యారని,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరిచాలని డిమాండ్ చేసారు,ఇచ్చోడ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి పై జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో వెంటనే స్పందించి సంబంధిత గురుకుల పాఠశాల వార్డెన్ ని,ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు ఆదివాసి బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఐటీడీఏ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈరోజు ధనవంతుల పిల్లలకు చిన్న గాయమైన స్పందిస్తున్న సమాజం పేద బడుగు బలహీన వర్గాల ప్రాణాలు పోతున్న స్పందన కరువైంది, ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులకు సరైన విద్య వైద్యం అందడం లేదని హాస్టల్లో పురుగుల అన్నం తిని చనిపోతున్న సంఘటనలు కోకొల్లలు..ఇచ్చోడ గిరిజన ఆశ్రమం పాఠశాల లో మృతి



చెందిన విద్యార్థిని కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సహాయం వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో .ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా కోకన్వీనర్స్ పెందుర్ త్రిమూర్తి పెందుర్ తుకారాం పెందుర్ మోతిరం,కుమ్ర కిసాన్ఆత్రం దేవిషావ్,కోహచ్చడ అరవింద్, తొడసం శ్రీను, కుమ్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 16 కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి మార్చి 11 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో లో జరిగిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ- ఏబిసి వర్గీకరణ , బీసీ కులగనను ఈనెల 16 తారీకు తుంగతుర్తి నియోజకవర్గం కృతజ్ఞత సభ విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడారుభారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ఏబిసిడి వర్గీకరణకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు దొంగలు గోవర్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి పంచముఖి ఆంజనేయ ఆలయ కమిటీ సన్మానం..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 11 (నిజం చెపుతాం)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం గత నెల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన జల్లెలా విలాస్ గౌడ్ ని సంజయ్ నగర్ కాలనీ పంచముఖి ఆలయ కమిటీ పంతులు కమిటీ సభ్యులు కాలనీవాసులు అందరు కలిసి ఉపాధ్యాయ దంపతులిద్దరికీ శాలువతో పంచముఖి హనుమాన్ ఆలయ ఆవరణములో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విలాస్ గౌడ్ 38 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఎందరో మంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది ఎందరో జీవితాలలో వెలుగు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తి జిల్లెల విలాస్ గౌడు అని కొనియాడారు. పంచముఖి హనుమాన్ ఆలయానికి అన్నివేళ తన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా సనావసూచనలు చేస్తూ ఆలయాభివృద్ధికి విశేషంగా పాటుపడిన ఆయన ఆలయ అడ్వైజర్ కమిటీ మెంబర్గా జిల్లెల్ల విలాస్ గౌడు ఆలయ అభివృద్ధి కోసం పాటుపడిన కృషి ఏనాటికి మర్చిపోలేదని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా విలాస్ గౌడ్ దంపతులు మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో కూడా మా వంతుగా సహాయంగా పంచముఖి హనుమాన్ దేవాలయం రిక్షా కాలనీలోని రామాలయం సంజయ్ నగర్ లోని శివాలయానికి అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని సనాతన హిందూ ధర్మం కోసం అందరు ఐక్యతంగా ఉండి మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని వారు కమిటీ సభ్యులను కోరారు. ఎప్పటికీ ఇదే విధంగా అందరి సమిష్టిగా కలిసి ఉండి ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచముఖి హనుమాన్ ఆలయ పంతులు ఘన్శ్యం దేశ్ముఖ శర్మ దిలీప్ దేశ్ముఖ శర్మ పంతులు పంచముఖి హనుమాన్ ఆలయ



అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఆలయ కమిటీ సభ్యులు సంజయ్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టోల్గేట్ దగ్గర ధర్నా జయప్రదం చేయాలి



నేరేడుచర్ల మర్చి 11(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ వాసులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా బుధవారం రోజు కారు ఉన్న ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 9 గంటలకి నేరేడుచర్ల సెంటర్ కి రాగలరు. మన అందరం కలిసి రేపు టోల్గేట్ బ్రిడ్జిపై ధర్నా కార్యక్రమం నిర్వహించడానికి అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించడానికి అందరం అనుకొని ఈ కార్యక్రమం చేయాలని అనుకుంటున్నాను.మీరు అందరూ అన్యథా భావించకుండా ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 9 గంటలకు నెరేడుచెర్ల సెంటర్ కి రాగలరు . ఇది మన నెరేడుచెర్ల మున్సిపాలిటీ పరిధిలోని అందరి బాధ్యత .దయచేసి ఈ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు కారు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులతో మంత్రి సీతక్క సమావేశం

### - హాజరైన ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 11(నిజం చెప్పుతాం)హైదరాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి కలిసికట్టుగా పనిచేద్దామని మంత్రి సీతక్క అన్నారు.హైదరాబాద్ లోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా నాయకులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీ బలోపేతానికి కార్యకర్త నుంచి నాయకుల వరకు కృషి చేయాలని కోరారు. పార్టీ జెండా పట్టుకున్న నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఇప్పటి నుంచే



ముందుచూపుతో వెళ్తున్నామని, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో తీసుకువెళ్తున్నామని సుగుణక్క తెలిపారు.సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,మంచిర్యాల ఎమ్మెల్లే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,కుమురంభీమ్ డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు,పార్టీ నాయకులు వేణుగోపాలచారి,సత్తు మ

# మనం చేసే సేవే మనకు గుర్తింపు




తలమడుగు మర్చి 11 ( నిజం చెబుతాం): అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని తమ విధులను బాధ్యత లను ఉత్తమంగా నిర్వహించిన మహిళలకు మంగళవారం జిల్లా కేంద్రం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న సత్యాశీల కు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ఆరోగ్య కేంద్రం లో రోగులకు మరియు హాస్పిటల్ లో నార్మల్ డెలివరీ లను పెరిగేటట్లు కృషి చేసినందుకు గాను ఈ గుర్తింపు లభించినట్లు వారు తెలిపారు వారు మాట్లాడుతూ ఉద్యోగ విధులల్లో ఉత్తమంగా రోగులకు సేవ చెయ్యడం తన బాధ్యత అని హాస్పిటల్ వచ్చిన వారికీ సత్వర చికిత్స చెయ్యడం తమ కర్తవ్యం గా భావిస్తునాని భవిష్యత్ లో హాస్పిటల్ వచ్చే పేషంట్లకు నా వంతు గా మరింత మెరుగైన సేవ చేస్తానని తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన డాక్టర్ తోటి ఉద్యోగులకు గ్రామస్తులకు ధన్యవాదములు తెలిపారు

# మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే..



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 11 (నిజం చెపుతాం)విద్యాభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగుతానని, నియోజకవర్గం విద్యారంగంలో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం బైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉషా పథకం కింద మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసిన సందర్భంగా మాట్లాడారు. కళాశాల అభివృద్ధికి మొత్తం ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని, మిగతా నిధులను కళాశాలలో కంప్యూటర్ లు, ఇతరత్రా పనుల కోసం వెచ్చిస్తామన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ అధ్యాపకులు పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధన తో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కళాశాల అధ్యాపక బృందం ఘనంగా స్వాగతించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే. బుచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్ , డాక్టర్ నగేష్ తో పాటు పట్టణ మండల బిజెపి నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రాష్ట్రంలో 11600 కోట్లు నిధులు మంజూరు కాగా..మన బెల్లంపల్లి నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు కేటాయించినందుకుబెల్లంపల్లి పట్టణ కేంద్ర లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బెల్లంపల్లి శాసనసభ్యులు శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, సంబరాలు జరుపుకున్న బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి - షాదీ ముభారక్ చెక్కులను ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రాజు, గంగారాం తో పాటు తదితరులు

# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం







**- నిధుల కొరత ఉన్న హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నాం**
**- కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు**
**- ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లల్లో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,**
**- ఉప్పల్ మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 11 (నిజం చెబుతాం)హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. టీడీఆర్ అనేది కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిందేనన్నారు. ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్,రామంతాపూర్ డివిజన్ లలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఉప్పల్ తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైన అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణం కు తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళన కు ప్రభుత్వం స్వీకారంచుట్టిందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ప్రజలకు విద్య, వైద్యం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలకు దీటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యువత అభివృద్ధితో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని కూడా చేస్తున్నామన్నారు.గోదావరి కృష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టిడిఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. టిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ వారికి సంబంధించిన అవినీతి బయటపడుతుందని విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. నిధుల కొరత వెంటాడుతున్నా, నిధులు లేకున్నా గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైనసూచనలు, సహకారాన్ని తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేరు. అయినా సీఎం రేవంతన్న, మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి వివక్ష చూపకుండా.. ఉప్పల్ ప్రజల కోసం అభివృద్ధి పనులకు కావాల్సినన్ని నిధులు ఇస్తున్నారని గుర్తు చేశారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలో మన ఉప్పల్, రామంతపూర్ డివిజన్లలో ఒకే రోజు దాదాపు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధులు లేక ఇబ్బంది పడ్డ ఉప్పల్ నియోజకవర్గ వాసులకు సీఎం రేవంతన్న, శ్రీధర్ బాబు నేతృత్వంలో నిధులు మంజూరు అవుతున్నాయి. నేడు మన నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా చేపడుతూ సమస్యలను ఇంచార్జ్ మంత్రిగా శ్రీధర్ బాబుగా తీరుస్తున్నారన్నారు. ఉప్పల్ సర్కిల్ లోని మూడు డివిజన్లల్లో ఏళ్ల తబరడి ట్రంక్ లైన సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరి కృషితో రూ.8 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఉప్పల్ వాసుల కోరిక మేరకు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఉప్పల్ భాగాయత్ లో మొదలు పెట్టాలని మంత్రిని కోరారు. ఉప్పల్ భగాయత్ లో జాగా ఉంది కాబట్టి.. దీనిలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలం, కావాల్సిన నిధుల విషయాన్ని ఇప్పటికే మీ దృష్టికీ తేవడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఈ పనులను కూడా చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద పలు పనులకు రూ.101 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల శంకుస్థాపనకు సీఎం రేవంత్‌రెడ్డి ని నియోజకవర్గానికి తీసుకు రావాలని, వారితో కలిసి మీరు ఈ పనులకు శంకుస్థాపన చేయాలని శ్రీధర్‌బాబుగా ను మనస్ఫూర్తిగా కోరుతున్నట్టుగా చెప్పారు. ప్రతి విషయంలోనూ సహకరిస్తూ వస్తున్న.. విప్ పట్నం మహేందర్ రెడ్డి కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ చందా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11 నిజం చెపుతాంలక్ష్మణ చందా మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసారు. ముందుగా మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు.లక్ష్మణచందా మండలం పొట్టపెల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసారు. అనంతరం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, మాజీ ఎంపీపీలు అడ్వాల రమేష్, సరికెల గంగన్న, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఒస రాజు, రాజేశ్వర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, పోషెట్టీ, రాజు, అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 62.5 కోట్ల కేంద్రప్రభుత్వ నిధులతో త్రాగునీటి అమృత్ పథకానికి శంకుస్థాపన



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 11 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ. 62.5 కోట్ల రూపాయలతో త్రాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఈ పథకం కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత పాలకులు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ఎన్నికలు వచ్చినప్పుడల్లా భూటకపు హామీలు ఇచ్చి ఓట్లు దన్నుకున్నారని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనని ఆశీర్వదించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణంలో ఎస్టిపి ప్లాంట్ల ఏర్పాటుకు 42 కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సాధం అరవింద్, నవీన్, నరేందర్, శంకర్ పతి, సూరి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధుతో తెచ్చిన్న చిచ్చు(కుల బహిష్కరణ)



నిర్మల్ జిల్లా, స్టాఫ్ రిపోర్టర్, మార్చి11(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలో దళిత బంధు తెచ్చిన చిచ్చు వల్ల కుల బహిష్కరణ వివాదం ముదిరింది.గ్రామంలో గత ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకంలో భాగంగా 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడంతో వివాదం రాజుకుంది. ఎంపిక చేసిన 15 మందిని మాల సంఘము నుండి బహిష్కరణ చేయడం జరిగింది. ఎలాంటి శుభాకార్యాలు, మంచి, చెడు పనులకు వారిని ఆహ్వానిచడం లేదు.తమకు న్యాయం చేయాలనీ కొన్ని రోజుల కిందట మండలంలో పర్యటించిన యం.ఎల్. మహేష్ రెడ్డి కి వినతి పత్రం అందచేసిన ఎలాంటి పురోగతి కనిపించ లేదు. సోమవారం రోజు బాధితులు జిల్లా కలెక్టర్, ఎస్.పి గారికి తమ గోదు చెప్పుకొని న్యాయం చేయాలనీ కోరారు.

## ప్రజా ప్రభుత్వ హయంలోనే పేదోడి సొంతింటి కళ నెరవేరనుంది

**- రైతు వేదిక భవనంలో 58 కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 11 (నిజం చెపుతాం)కడెం : పేదోడి సొంతింటి కలలను ప్రజా ప్రభుత్వం హయాంలోనే నెరవేరనున్నాయని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం కడెం మండలంలోని రైతు వేదిక భవనంలో 58మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.తదనంతరం నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల అందేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు పరుస్తుందన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- స్కానింగ్ సెంటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 ( నిజం న్యూస్)జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అధారిటీ కమిటీ సమావేశము నిర్వహించారు. సమావేశంలో గర్భస్థ పూర్వము మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదం చట్టం 1994 అమలు పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో లింగ నిష్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై పి సి పి ఎన్ డి టి యాక్ట్ 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పి నల్లపు లింగయ్య కు సూచించారు. అలాగే మొదటి మరియు రెండు మాసాలలో జరిగే గర్భస్రావాల పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారినిఎసౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిసిపి ఎన్ డి టి- చట్టం, మరియు గర్భస్థ లింగ నిర్ధారణ గురించి వివరించి ప్రస్తుతము అనుమతి ఉన్న ఆసుపత్రుల వివరాలను తెలిపారు. జిల్లాలో కొత్తగా 05 స్కానింగ్ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిలో ఒకటి ప్రభుత్వ , నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో పీ. వో. ఎం.హెచ్.ఎన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ పిసిపి ఎన్ డి టి- చట్టం గురించి, విధి విధానాలు, వ్యతిరేకించే వారిపై చట్టరీత్యా విదించే శిక్షలు జరిమానాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం ఏవో క్రాంతి రేఖ,ఎంపీ హెచ్ ఈ ఓ గోవిందరాజు, ఇంచార్జీ డెమో శ్రీనివాసులు , వసంత తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో పోలీస్ బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం

**- జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల, మార్చి 11 (నిజం చెపుతాం )భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీత భానులను వినిపించే పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఎస్పి గారి చేతులమీదుగా పోలీస్ బ్యాండ్ సిబ్బంది కి స్పోర్ట్ డ్రెస్ ను అందజేశారు.ఈ సందర్బంగా ఎస్పి గారు మాట్లాడుతూ... పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం అని పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని ఇది కేవలం సంగీత బృందంగా కాకుండా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరిగే అధికారిక వేడుకలు అయన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, పోలీసు పరేడ్‌లు, గౌరవ వందన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందితో పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ బ్యాండ్ పనితీరు ప్రశంసనీయంగా ఉందని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమం అదనపు ఎస్పి బీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు మరియు బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 ( నిజం న్యూస్)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ సచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బెంషాలం ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజ%శీ% న్యూస్ మార్చి 11నీ జా%శీ%సాగర్ మండలంలో అచ్చంపేట గ్రామ లో ఉదయం 6 గంటల సమయంలో నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ 5 ట్రాక్టర్లను పట్టుకొనిసీ జ్ చేసినారు మంగళవారం రోజు ఏ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని నిందితుల మీద కేసు నమోదు చేసి నట్టు తెలిపారు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే ఎవరికైనా సరే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శివకుమార్ హెచ్చరించారు

# జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలి

**- . జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 ( నిజం న్యూస్)జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యులకు సూచించారు. ఈ వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, వైద్యశాఖ పరంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా జనరల్ హాస్పిటల్ ( జీ జీ హెచ్) సమన్వయకర్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో సోమవారం కలెక్టర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ రామ్ కిషన్, వైద్య నిపుణులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ మోహన్ తో జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు, క్యాడర్ స్ట్రెంత్, బడ్జెట్ తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఇక నుంచి మెడికల్



కళాశాల తో పాటు జిల్లా ఆస్పత్రి పర్యవేక్షణను చూసుకోవాలని ప్రిన్సిపాల్ రామ్ కిషన్ కు ఆమె సూచించారు. ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక సీనియర్ అసిస్టెంట్ అవసరమని,ఎవరినైనా డిప్యూట్ చేయించాలని డాక్టర్ రామ్ కిషన్ ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. జిల్లా ఆసుపత్రి, చిన్న పిల్లల ఆసుపత్రిలో 20 మంది శానిటేషన్ వర్కర్లు పని



చేస్తున్నారని, అదనంగా అవసరం అయితే తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. శానిటేషన్ వర్కర్ల కు వేతనం ఎలా చెల్లిస్తారని కలెక్టర్ ప్రశ్నించగా, వారికి థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారానే నేరుగా వారి ఖాతాల్లోనే వేతనాలు జమ అవుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ తెలిపారు. ఆసుపత్రి భవన ప్రస్తుత పరిస్థితి గురించి కలెక్టర్ వైద్యులతో చర్చించారు.

# "కంపెనీ సెక్రటరీ కోర్స్ తో కెరీర్" ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 11 (నిజం చెబుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మంగళవారం రోజున కామర్స్ విభాగం వారు కంపెనీ సెక్రటరీ కోర్స్ ద్వారా విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నుండి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన కంపెనీ సెక్రటరీ ఇ.ఎస్.పి. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీ (సీఎస్) కోర్సు చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు వృత్తిపరమైన మధ్యవర్తిత్వంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్వయం ఉపాధే కాకుండా.. కార్పొరేట్ కంపెనీలు %ఁ% సంస్థలలో ఉద్యోగాలు,లీగల్ కౌన్సెలర్గా,హ్యూమన్ రిసోర్స్ గా, మేనేజర్గా, లీగల్ మేనేజర్గా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమ సమన్వయ కర్త వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా.సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో న్యాయసలహాదారులుగా, బోధకులుగా పని చేయవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమునా రాణి, డా.వి.చంద్రకళ తదితర అధ్యాపకులు , బి.కాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- స్కానింగ్ సెంటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 ( నిజం న్యూస్)జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశము నిర్వహించారు. సమావేశంలో గర్భస్థ పూర్వము మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదం చట్టం 1994 అమలు పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో లింగ నిష్పత్తి




గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై పి సి పి ఎన్ డి టి యాక్ట్ 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పి నల్లపు లింగయ్య కు సూచించారు. అలాగే మొదటి మరియు రెండు మాసాలలో జరిగే గర్భస్రావాల పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారినిఎసౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిసిపి ఎన్ డి టి- చట్టం, మరియు గర్భస్థ లింగ నిర్ధారణ గురించి వివరించి ప్రస్తుతము అనుమతి ఉన్న ఆసుపత్రుల వివరాలను తెలిపారు. జిల్లాలో కొత్తగా 05 స్కానింగ్ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిలో ఒకటి ప్రభుత్వ , నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో పీ. వో. ఎం.హెచ్.ఎన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ పిసిపి ఎన్ డి టి- చట్టం గురించి, విధి విధానాలు, వ్యతిరేకించే వారిపై చట్టరీత్యా విదించే శిక్షలు జరిమానాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం ఏవో క్రాంతి రేఖ,ఎంపీ హెచ్ ఈ ఓ గోవిందరాజు, ఇంచార్జ్ డెమో శ్రీనివాసులు , వసంత తదితరులు పాల్గొన్నారు.

# బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి , కార్పొరేటర్ జెరిపోతుల పర్యటన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 11 (నిజం చెబుతాం ) జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటన. బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి మరియు తదితర అంశాలపై గౌరవ జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్స్ డీఈ ఉమారాణి, ప్రాజెక్ట్స్ ఈఈ



రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగరావ్, వర్క్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అవగాహన సదస్సు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మార్చి 11 (నిజం చెబుతాం) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ మన బాధ్యతలపై అవగాహన సదస్సు లో పాల్గొన్న పంజాల శ్రవణ్ గౌడ్ మంగళవారంఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి జిల్లా ఎస్పీ గిరిధర్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ఇంచార్జ్ అగిరప్ప ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ కార్యక్రమం నిర్వాహకులు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు శివలింగం మేకల పోచయ్య మాజీ ఎస్ఐ సింగర్ రాజ్ వర్మ గోపగోని రాము గౌడ్ మేడ్చల్ మల్కాజిగిరి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు నితీష్ బాబు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ను అనుమతించాం, కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 11 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ లో శివాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ బస్తివాసులు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కార్యాలయానికి విచ్చేసి కార్పొరేటర్ గారికి సెల్ టవర్ ఏర్పాటు చేసే దాన్ని వ్యతిరేకిస్తూ సెల్ టవర్ ని అక్రమంగా నిర్మిస్తున్నారని దాని తొలగించాలని వారికి విన్నవించుకోవడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ స్పందిస్తూ వచ్చిన బస్తీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ను కలిసి రాతపూర్వకంగా కమిషనర్కు అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ని తొలగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వెంటనే తొలగించాలని లేని పక్షాన డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనే బస్తీ వాసులతో పాటు కూర్చొని నిరసన గా ధర్నా చేస్తానని డిప్యూటీ కమిషనర్కు చెప్పడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు వెంటనే స్పందిస్తూ సెల్ టవర్ నిర్మిస్తున్న వారిని పిలిపించి వారి వద్దనున్న అనుమతి పత్రాలను పరిశీలిస్తానని తెలుపుతూ అదేవిధంగా టౌన్ ప్లానింగ్ వారికి సెల్ టవర్ నిర్మిస్తున్న భవనం యజమానిని వారి దగ్గర ఉన్న భవన నిర్మాణ పర్మిషన్ పత్రాలను తెప్పించి పరిశీలించాల్సిందిగా ఆదేశించడం జరిగింది.అదేవిధంగా సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి గనుక లేకుంటే వెంటనే సెల్ టవర్ ని తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా విద్యుత్ అధికారి ఏ డి తో ఫోన్లో మాట్లాడుతూ అనుమతి లేని భవనాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకండి అని తెలుపుతూ సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి లేకుంటే వెంటనే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని విద్యుత్




అధికారి డిఈ కి ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఎండి షఫీ, ఎండి గౌస్, శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్కింగ్ స్థలంలో ఛాయ దుకాణం బేకరీ తొలగించాలన్న రామరాజు యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్మార్చి 11 ( నిజం చెబుతాం )చిల్క నగర్ డివిజన్లోని జహీద్ నగర్ లో లో ఉన్న పిస్తా హౌస్ హొటల్ దగ్గర ఉన్న పార్కింగ్ ప్రదేశంలో అనుమతులకు విరుద్ధంగా చాయ్ దుకాణం బేకరీ దుకాణము ను నిర్వహిస్తూ వాహనాలను రోడ్లపై నిలిపివేస్తున్నారు, అలాగే జనవరి 26న సంభవించిన అగ్ని ప్రమాదము రోజున అగ్నిమాపక వాహనము పోవడానికి స్థలము లేక రోడ్డుపైనే అగ్నిమాపక వాహనంను నిలిపి అగ్ని ప్రమాదంలో నివారించారు, కనుక నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన చాయి దుకాణం బేకరీ ని తొలగించాలని చట్టబైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం,





# టి షర్ట్స్ ను ఆవిష్కరించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11 (నిజం చెప్పుతాం)తేదీ...11.3.2025 మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ కు సంబంధించిన వాకర్స్ టి షర్ట్స్ (డ్రెస్ కోడ్)ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తౌటం శివాజీ చేతుల మీదుగా కమిషనర్ చాంబర్ లో వాకర్స్ టీషర్ట్స్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవ కమిషనర్ మాట్లాడుతూ రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కు టీ షర్ట్స్ (డ్రెస్ కోడ్) ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషకరమైన. అదేవిధంగా కట్ట పైన వాకింగ్ చేసే వాకర్స్ డ్రెస్ కోడ్ వేసుకోవడం మూలాన కుల మతాలకు అతీతంగా భాష ప్రాంతీయ భేదాలకు తావు లేకుండా సోదర భావం, స్నేహభావం పెంపొందుతుందని వాకర్స్ హంసబ్ ఏక్ హై అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని వాకర్ సభ్యులకు ఈ యొక్క డ్రెస్ కోడ్ ఎంతో దోహద పడుతుందని ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. అదే విధంగా రాముని చెరువు కట్ట పైన వాకర్స్ ఎదుర్కొనే సమస్యలను కూడా దశలవారీగా పరిష్కారం చేయడానికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,కార్యదర్శి పూదరి నర్సయ్య,సురేందర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.